

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 31, ఆగష్టు 2025 | 16 పేజీలు


# జగిత్యాలలో విద్యాశాఖ హబ్

- వెల్కటూర్ మండలంలో స్థల పరిశీలన
- 150ఎకరాల పైన ప్రభుత్వ స్థలం
- డిగ్రీ పీజీల బీఫార్మసీ లా కళాశాలలు ఏర్పాటు
- విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాల ఏర్పాటు
- సుమారు 200 కోట్లతో ఏర్పాటుకు సన్నాహాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త, విద్యార్థుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లాలో డిగ్రీ పీజీల బీఫార్మసీ లా కళాశాలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నడంతో జగిత్యాల జిల్లా విద్యాశాఖ హబ్ గా నెలకొలనుంది.విద్యార్థుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లాలోని వెల్కటూర్ మండల్ స్తంభం పల్లి లో గల 150 ఎకరాల పైన ప్రభుత్వ భూమిలో డిగ్రీ పీజీ లా బీఫార్మసీ కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు రూపొందిస్తున్నారు.



2 లో..



# నిండు కుండల్లా చెరువులు, కుంటలు..

## యాసంగికి సాగుకు.. డోకాలేదంటున్న రైతులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఇటీవల వారం రోజులుగా కురిసిన భారీ, అతిభారీ వర్షాల వల్ల అనేక రాష్ట్రాలలో, జిల్లాలలో అపారనష్టం జరిగినప్పటికి కరీంనగర్ పాత జిల్లా పరిధిలో అనేక చోట్ల విస్తారంగా కురిసిన వర్షాల వల్ల ఉమ్మడి జిల్లా పరిధిలోని **3983** చెరువులు, కుంటలు ఉండగా సుమారు రెండు వేల చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారాయి. అనేక ప్రాంతాలలో వరి నార్లు ముదిరిపోవడంతో చాలా చోట్ల ఈ ఖరీఫ్ సీజన్‌లో నాట్లు వేయనప్పటికి రేపు వచ్చే యాసంగి సీజన్‌కు ముందస్తుగా నారు మళ్లు పోసుకుని, వేసవిలో ఏప్రిల్ నాటికి పంటలు చేతికి వచ్చే విధంగా ఇప్పటి నుండే రైతులు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

2వ పేజీలో..

# రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ

ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించాలి.. అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష.. యూరియా పంపిణీ, లభ్యతపై సమీక్ష



2వ పేజీలో..

# టేకుర్తిలో మహిళ దారుణ హత్య..

## ఏడు నెలల గర్భవతి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో శనివారం రాత్రి **6.30** గంటల ప్రాంతంలో **29**సంవత్సరాల వయస్సు గల వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. ఈ సంఘటన అటు గ్రామంలో ఒక్కసారిగా దావనంలా వ్యాపించడంతో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మినారయణ, ఎస్సై క్రాంతి కుమార్‌లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.

2వ పేజీలో..




ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి శ్రీ జోగినిపెల్లి రవీందర్‌రావు - రమాదేవి గారు
SA (Maths), MP UPS, వెల్దుర్తి,
మం॥ జగిత్యాల రూరల్, Cell: 83414 19562

గత 28 సం॥రాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలందించి, మా అభివృద్ధికి నిరంతరం కృషిచేసి మమ్మల్ని అత్యున్నత స్థానంలో నిలిపిన మా గురువర్యులు శ్రీ జోగినిపెల్లి రవీందర్ రావు సార్ గారికి ప్రత్యేక అభినందనలు.

| | | | |
|---|---|---|---|
| G.Bhagyalaxmi<br>MBBS, DNB., Gen. Medicen,<br>Consult Physician,<br>Health Care Hospital, Mancherial | Dr. Bingi Naresh<br>MBBS, DNB.,<br>Critical Care & Gen. Medicine<br>Bindushree Hospital, Jagityal | Chellam Anusha<br>Dy Manager<br>National Insurance<br>Hyderabad | Sade Vikram Reddy<br>A.E.,<br>TRANSCO<br>Hyderabad |
| T.Krishna Gopal<br>Sr. Software<br>Architech, USA | Manichandan<br>Bhushan<br>Software Engineer, USA | Shekhar Reddy<br>Software Engineer<br>USA | Mantri Manikantesh<br>MPDO, PS-II<br>Commissioner, Panchaithiraj<br>Hyderabad |

# కరీంనగర్ జిల్లాలో.. నిండు కుండల్లా చెరువులు, కుంటలు..

### యాసంగికి సాగుకు.. డోకాలేదంటున్న రైతులు..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఇటీవల వారం రోజులుగా కురిసిన భారీ, అతిభారీ వర్షాల వల్ల అనేక రాష్ట్రాలలో, జిల్లాలలో అపారనష్టం జరిగినప్పటికి కరీంనగర్ పాత జిల్లా పరిధిలో అనేక చోట్ల విస్తారంగా కురిసిన వర్షాల వల్ల ఉమ్మడి జిల్లా పరిధిలోని 3983 చెరువులు, కుంటలు ఉండగా సుమారు రెండు వేల చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారాయి. అనేక ప్రాంతాలలో వరి నార్లు ముదిరిపోవడంతో చాలా చోట్ల ఈ ఖరీఫ్ సీజన్‌లో నాట్లు వేయనప్పటికి రేపు వచ్చే యాసంగి సీజన్‌కు ముందస్తుగా నారు మళ్లు పోసుకుని, వేసవిలో ఏప్రిల్ నాటికి పంటలు చేతికి వచ్చే విధంగా ఇప్పటి నుండే రైతులు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. మహారాష్ట్రలో భారీగా కురిసిన వర్షాల వల్ల ఎల్లంపల్లి, అప్పర్ మిడ్ మ్యానేర్, ఎల్ఎండి రిజర్వాయర్‌లోకి భారీగా వరదనీరు చేరుతుండడంతో చెరువులు, కుంటలు మత్తళ్లు దునుకుతున్నాయి. ఈ నీటిని రెవెన్యూ శాఖ అధికారుల అధేశాల మేరకు గ్రామాలలో నీటి పారుదల సమగ్ర వినియోగం అధికారుల సూచన మేరకు నీటి వాడకం జరుగుతే, రానున్న వేసవి నాటికి ఎక్కడ కూడా చేతికచ్చిన పంటలకు నీటి కొరత అనేది లేకుండా వేసంగి సరిపడ నీరు ఇప్పటికే జలాశయాల్లో నిండుకున్నదని వ్యవసాయ నిపుణులు, అధికారులు అంటున్నారు. రానున్న వేసంగి సీజన్‌కు రైతులు కొన్ని చోట్ల పత్తి చేన్లు తీసేసి, మక్కజొన్న ఇతర ఆరుతడి పంటలు వేయడానికి సిద్ధపడుతుండగా నీటి పారకం సమృద్ధిగా ఉన్న మండలాలలో, గ్రామాలలో రైతాంగం సన్న వరి రకాలు వేయడానికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఈ రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటకు 500 రూపాయల బోనస్ ఇస్తుండడంతో రైతాంగం ఒక్కసారిగా సన్నరకం వరిధాన్యాలపై దృష్టి సారిస్తున్నారు. రెండు మాసాల క్రితమే ఈ ఖరీఫ్ సీజన్‌లో వరినాట్లు వేయడానికి వ్యవసాయ బావుల వద్ద నారు పోసుకున్న రైతులు నార్లు ముదిరిపోవడంతో 20 రోజుల క్రితమే తిరిగి వరినార్లు పోసుకుని అవకాశం ఉన్న ప్రాంతాలలో ఆగష్టు 31లోపు వరినాట్లు ముగింపుకు రైతులు సమాయత్తం అయ్యారు. ఇది ఇలా ఉండగా మెట్ట ప్రాంతాలలో పత్తి పంట వేసిన అడుగులో తిరిగి మొక్కజొన్న సంకర జాతి వంగడాలను, మేల్, ఫిమేల్ వంగడాలను వేసంగి పంటలు పండించడానికి సీడ్ కంపెనీల యాజమాన్యాలు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని కంపెనీల ఆర్గనైజర్ల ద్వారా రైతులను సమాయత్తం చేస్తున్నారు. మరికొన్న చోట్ల వేసంగిలో ఆరుతడి పంటలకు సమాలోచనలు చేస్తున్నారు. అనేక మండలాలలో మేజర్ గ్రామపంచాయితీలలోని చెరువులలో పాత కాలం నాటి తూముల గుండా పోయే నీరు ఇబ్బడి ముబ్బడిగా బయటకు పోతుండడంతో అలాంటి ప్రాంతాల్లో మార్చి చివరి నాటికి నీటి ఎద్దటి ఏర్పడే ప్రమాదం ఉందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తుంది. హుజురాబాద్ మండలంలోని పెద్ద చెరువు కింద ఇప్పటికే ప్రధాన చెరువుకు పెద్ద గండి పడడంతో, అధికారులు ఆ గండిని పూడ్చి తూము సీజ్ చేయడంతో సుమారు 500 ఎకరాలలో చిన్న చితక పేద రైతులు వరినాట్లు వేయలేకపోయారు. ఇలాంటి చెరువులు కరీంనగర్ పాత జిల్లా పరిధిలో సుమారు 200-300 చెరువుల మరమ్మతుల కోసం వేచిచూస్తున్నాయి. తూముల గుండా వృదాగా పోయే నారు వాగులలో కలిసి ఈ వర్షకాలం పోవడం వల్ల రేపు వేసంగి పంటలకు నీటి ఎద్దటి ప్రమాదం పొంచి ఉందని పలు గ్రామాల మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి దుళ్లలు ప్రారంభ దశనుండే జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖ యంత్రాంగం చెరువుల, కుంటల నీటి పారకంపై కట్టుదిట్టమైన ఆంక్షలు విధించి సమగ్ర నీటి పారుదల సవ్యంగా ఉండే విధంగా చర్యలు చేపట్టినట్లయితే జిల్లా వ్యాప్తంగా మార్చి, ఏప్రిల్ నాటికి పంటలు ఎండిపోయే ప్రమాదమే ఉండదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. శ్రీరాం సాగర్ నిండడంతో ఆ ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నిండు కుండగా మారడంతో రైతుల్లో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. అంత భాగానే ఉన్న అల్లుడి నోట్ల శని అన్నట్లుగా వరుణదేవుడి దయ వల్ల నీరు సమృద్ధిగా ఉన్న పాలక ప్రభుత్వాలు జిల్లా పరిధిలో ఉన్నటువంటి వరి, మెట్ట పంటల విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకుని డిఎపి, యూరియాలాంటి ఎరువులను రైతులకు సరిపడేలా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం డిమాండ్ చేస్తుంది.



# విద్యాశాఖ హబ్‌గా జగిత్యాల

### వెల్కటూర్ మండలంలో స్థల పరిశీలన
### 150ఎకరాల పైన ప్రభుత్వ స్థలం
### డిగ్రీ పీజీల బీఫార్మసీ లా కళాశాలలు ఏర్పాటు
### విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాల ఏర్పాటు
### సుమారు 200 కోట్లతో ఏర్పాటుకు సన్నాహాలు
### ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,** విద్యార్థుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లాలో డిగ్రీ పీజీల బీఫార్మసీ లా కళాశాలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నడంతో జగిత్యాల జిల్లా విద్యాశాఖ హబ్ గా నెలకొలనుంది. విద్యార్థుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లాలోని వెల్కటూర్ మండల్ స్తంభం పల్లి లో గల 150 ఎకరాల పైన ప్రభుత్వ భూమిలో డిగ్రీ పీజీ లా బీఫార్మసీ కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు రూపొందిస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 150 ఎకరాలు ఉన్న ప్రభుత్వ భూమిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాలతో పాటు అన్ని గ్రూపులకు సంబంధించి విద్యను అందించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడం చాలా అభినందనీయమని జిల్లాలోని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ స్థలం సుమారు 200 ఎకరాల వరకు ఉండడంతో తర్వాత అవసరమనుకుంటే యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఈ ప్రాంతం అణువుగా ఉంటుందని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ విద్య సంస్థలు పలువురికి అనుకూలంగా , మెయిన్ రోడ్డుకు దగ్గరగా అందుబాటులో ఉంటాయని త్వరగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని పలువు విద్యార్థులు కోరుతున్నారుస్థల పరిశీలా న చేసిన సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ , గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని.. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ మండలం లోని రాజీవ్ గాంధీ హైవే పక్కన స్తంభంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో , పాసిగామ గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రభుత్వ భూ స్థలాన్ని గుర్తించి విద్యార్థులకు పెద్ద గొప్ప చదువులు అందించే విధంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ శాఖ ఆధ్వర్యంలో శాఖ బాయ్స్ గర్ల్స్ విద్యార్థులు కు గొప్ప పెద్ద చదువులు చదువుకునేందుకు ఈ స్థలాన్ని పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి స్థలాన్ని పరిశీలించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయనున్నారు. జగిత్యాల జిల్లా విద్యార్థినీ విద్యార్థుల కొరకు సోషల్ వెల్ఫేర్ వసద్గృహాలు కొరకు విద్యార్థులకు గొప్ప చదువుల కొరకు డిగ్రీ పీజీ బి ఫార్మసీ , లా కోర్సుల కొరకు అన్ని విధాల సదుపాయాలు ఉండేలా ఈ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగింది దాదాపు 200 కోట్ల ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు చేస్తామని సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు స్తంభం పల్లి వారిలో విద్య సంస్థల ఏర్పాటు కోసం భూమి పరిశీలించడంతో జగిత్యాల జిల్లాలో నీ విద్యార్థినీ విద్యార్థులు వర్షం వ్యక్తం చేస్తున్నారు

# రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ

### ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను వినియోగించాలి
### అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి :
### కలెక్టర్ కోయ శ్రీ హర్ష .. యూరియా పంపిణీ, లభ్యతపై సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త.** చిన్న, సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో యూరియా లభ్యత, పంపిణీపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కొరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు యూరియా అందుబాటులో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్ కుమార్, కల్వల సతీష్, కొప్పుల ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టేకుర్తిలో మహిళ దారుణ హత్య..

### ఏడు నెలల గర్భవతి.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో శనివారం రాత్రి 6.30 గంటల ప్రాంతంలో 29సంవత్సరాల వయస్సు గల వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. ఈ సంఘటన అటు గ్రామంలో ఒక్కసారిగా దావనంలా వ్యాపించడంతో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మినారయణ, ఎస్సై క్రాంతి కుమార్‌లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రవేన రాములు ఎనిమిది సంవత్సరాల క్రితం హుజురాబాద్ ప్రాంతానికి చెందిన అవివాహిత మహిళ తిరుమలను రెండోవ వివాహం చేసుకున్నాడు. చేసుకున్న 8సంవత్సరాల తరువాత తిరుమల ఏడు మాసాల గర్భవతి అని, ఈ విషయం రాములు కుటుంబంలో తెలవడంతో గత 5-6 మాసాలుగా గొడవలు జరుగుతున్నాయి. రాములు మొదటి భార్య ఇదే మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన ముద్రవేన రేణుక ఇద్దరు కుమారులు రాములుకు రేణుకకు మధ్యన 10 సంవత్సరాల క్రితం ఇరువరి మధ్య గొడవలు జరగడంతో ఇద్దరు కొడుకులను రాములు దగ్గర వదిలిపెట్టి రేణుక పుట్టింటికి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంత కాలంగా రాములు తల్లిదండ్రుల వద్ద ఇద్దరు పిల్లలు పెరుగుతూ వచ్చారు. ఎనిమిది సంవత్సరాల క్రితం రాములుకు పరిచయం అయిన తిరుమలను వివాహం చేసుకుని టేకుర్తి గ్రామానికి తీసుకువచ్చాడు. అనాటి నుండి రాములు కుటుంబంలో గొడవలు జరుగుతున్నప్పటికి కొంత కాలం క్రితం రాములు మొదటి భార్య ఇద్దరు కొడుకులు కనగర్తి గ్రామానికి వెళ్లి తమ తల్లిని బ్రతిమలాడి టేకుర్తి గ్రామానికి తీసుకువచ్చారు. అయినప్పటికి అప్పుడప్పుడు గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు తెలిపారు. పనుల మీద బయటకు వెళ్లిన రాములు, కొంత కాలం క్రితమే రేణుకకు ఒక ఇంటిని నిర్మించి ఇచ్చాడు. ఆ ఇంటిలోనే రేణుక నివాసం ఉంటుంది. ఇటీవల గర్భవతి కావడంతో కూలీ పనులకు కూడా వెళ్లడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఒంటిరిగా ఉన్న మహిళపై ఇటీవల పెద్ద భార్య రేణుకతో, ఆమె ఇద్దరు కొడుకులతో తిరుమలకు గొడవలు



జరిగాయని గ్రామస్తులు మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రేణుక కుమారులే గొంతు కోసి హత్య చేసి ఉంటారని పోలీసులు రాములు ఇద్దరు కొడుకుల కోసం గాలిస్తున్నారు. ఈ సంఘటన ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలో శనివారం రాత్రి తీవ్ర భయాబ్రాంతులకు గురి చేసింది. జరిగిన సంఘటనపై సిఐ లక్ష్మినారయణ సమగ్ర విచారణ జరుపుతున్నట్లు నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు.

# పాడి రైతుల సంక్షేమమే డెయిరి లక్ష్యం

-కరీంనగర్ డెయిరి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

-చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త:

పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే డెయిరి లక్ష్యమని కరీంనగర్ డెయిరి చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాడి రైతు భరోసా పథకం ద్వారా మంజూరైన చెక్కులను సంస్థ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. మానకొండూరు మండల లోని బిఎంసియు లక్ష్మీపూర్ పరిధి లో లక్ష్మీపూర్3, పోచంపల్లి1, ముంజంపల్లి 1, ఊటూర్1 గ్రామాల లబ్ధిదారులకు ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 50వేల రూపాయల చెక్కును అందించడం జరిగిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తి దారుల సంస్థలో 200 లీటర్లు పాలు పోసిన పాడి రైతులకు రూ. 250 రూపాయలతో పాడి రైతు



భరోసా పథకం ద్వారా భార్య, భర్త ఎవరు మృతి చెందిన వారి కుటుంబానికి పాడి రైతు భరోసా పథకం ద్వారా రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాడి రైతులు కరీంనగర్ డెయిరీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సుధాకర్ రావు, పిట్టల సంపత్, కరీంనగర్ యూనిట్ మేనేజర్ సుధాకర్, అంజిరెడ్డి, ఎంపీఐ సంస్థల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లావణ్య సతీష్, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్‌సీపి గౌస్ ఆలం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపిఎస్ శనివారం రోజున చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కమీషనర్ గౌస్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ సమన్ల జారీ, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగావినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్‌సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని



రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై ఆర్ సాయికృష్ణ అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ఎస్సై సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటిరోజు

రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

పుప్పాల కృష్ణ కుమార్ , హన్మండ్ల భాస్కర్

ప్రభాత వార్త, తిమ్మాపూర్:

సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటి దినమని టీసిపిఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్ హన్మండ్ల భాస్కర్ అన్నారు. శనివారం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని, 2004 సెప్టెంబర్ ఒకటిన సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిందని సెప్టెంబర్ ఒకటిని సిపిఎస్ ఉద్యోగులు చీకటి దినంగా పరిగణిస్తున్నారని అన్నారు. ప్రతి సిపిఎస్ ఉద్యోగి సెప్టెంబర్ ఒకటి న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపాలని అన్నారు. జిల్లా కేంద్రాలలో రాష్ట్రస్థాయిలో జరిగే నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దు అయ్యే వరకు టిసిపిఎస్ఈఏ సిపిఎస్ ఉద్యోగుల పక్షాన ముందు వరుసలో ఉంటుందని అన్నారు. సంఘాలు శాఖలకు అతీతంగా సిపిఎస్ ఉద్యమం కొనసాగాలని అన్నారు. ఎన్నికలకు ముందు సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.

## ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చుననిజిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్, పేర్కొన్నారు శుక్రవారం రోజున గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను జగిత్యాల్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్, ఉద్యాన అధికారి కె. స్వాతి, లోహియా కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం 30 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో పూత తీసివేయకుండా ఉంచుకోవాలని, త్వరలో ఆ తోటలలో పరాగ సంపర్కం కోసం పురుగులను విడుదల చేస్తామని తెలిపారు.

## ఘనంగా కుంకుమ పూజలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడల ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని మంట పాలలో ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు ఇందులో భాగంగా మండలం లో నీ గంగారం గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి గ్రామంలో యాదవనగర్ అదేవిధంగా గ్రామములోని అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు, నిర్వహించారు. విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా దంపతుల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ భక్తులు పాల్గొన్నారు

## గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆవిర్భావం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ విశ్వం ఫంక్షన్ హాల్‌లో పాత శ్రీ మడేలేశ్వర స్వామి రజక ల్యాండ్ షాప్ అసోసియేషన్‌ను రద్దు చేసి నూతనంగా గోదావరిఖని రజక సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సంఘం లోగో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు బండి లక్ష్మణ్, వడ్లూరి దేవయ్య సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోగోదావరిఖని రజక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, ఉపాధ్యక్షులు పైడి రాజయ్య, జిల్లా నాయకులు జనగామ సాయిలు, దామనపల్లి రాజేశం, ములుగుట్ల రాజేశం, రజక సంఘం నాయకులు గుండ్రాతి నారాయణ, నస్పూర్ శంకర్, పూసల లింగమూర్తి, తోటపల్లి శ్రీనివాస్, పసునూటి రాజేందర్, సంపత్, తోటపల్లి శ్రీనివాస్, ఎలాపోతారం సదానందం, రాముడు, రాములు, నగునూరి రాజేశం, మామిడి నర్సయ్య, నస్పూర్ కుమార్, వెద్దిర కొండయ్య, మామిడి కనకయ్య తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## కోతులదాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

వానరాల గుంపు దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండలంలోని చిల్వాకోడుర్ గ్రామానికి చెందిన భంగిమఠం ఈరమ్మ తన ఇంటి ఆవరణలో బట్టలు ఉతుకుతుండగా అటుగా వచ్చిన కోతుల గుంపు ఒక్కసారిగా ఆమెపై దాడి చేయడంతో వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆ వృద్ధురాలు రెండు చేతులు విరిగిపోయాయి గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామ ప్రజలు కోతుల బెడద వల్ల ఇబ్బందులు పడుతున్నామని వాటిని తరలించే ఏర్పాటు చేయాలని కోరుతూ నెల రోజుల క్రితం గ్రామ యువకులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రేబిస్ వ్యాధితో బాలుడి మృతి

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగుర్ గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరల బాలుడు ఇంద్రాల రతత్ అనే బాలుడు 2 నెలల క్రితం కుక్క కాటుకు గురై, ఆ తర్వాత రేబిస్ వ్యాధి లక్షణాలతో బాధపడుతూ శనివారం సిద్దిపేటలో మృతి చెందాడు. బాలుడు ఇంటిదగ్గర ఆడుకుంటూ ఉండగా గతంలో కుక్క కాటుకు గురై డ్రైనేజీలో పడటంతో కంటి వద్ద చంపవద్దా గాయపడ్డాడని అ గాయాన్ని కుక్క కరిచిన గాయంగా గుర్తించకుండా ఏదో దెబ్బ తగిలిందని భావించి ఆస్పత్రిలో చికిత్స చేపిచ్చినట్టు తెలిపారు. కంటికి దెబ్బలు తాకిన గాయాలకు చికిత్స చూపించినప్పటికీ ఇంటికి తీసుక వచ్చినప్పటినుండి తగ్గకపోగా వ్యాధి మరింత పెరిగింది. రెండు రోజుల నుంచి మరి ఎక్కువగా కావడంతో ఆస్పత్రికి తరలించగా రేబిస్ వ్యాధి లక్షణాలు కనిపించాయని తెలిపారు. రేబిస్ వ్యాధి లక్షణాలతో బాధపడటం వలన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికి పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించినట్టు సమాచారం.

## ధర్మపురిలో పట్టపగలు చోరీ

-బంగారు నగలు అపహరణ

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని ఆంగ్లో వేదిక్ పాఠశాల వీధిలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు పట్టపగలు చొరబడి బంగారు నగలు దుస్తులు ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన కొలేటి మల్లికార్జున్ బట్టల వ్యాపారం చేస్తూ భార్య పిల్లలతో నివాసం ఉంటున్నాడు. తన భార్య శుక్రవారం తన కూతురితో కలిసి హైదరాబాదుకు వెళ్ళగా శనివారం ఉదయం మల్లికార్జున్ ఇంటికి తాళం వేసి యధావిధిగా బట్టల షాపుకు వెళ్ళాడు. రాత్రి వేళలో తిరిగి ఇంటికి రాగా డోర్ కు వేసిన తాళం పగిలిపోయి ఉండగా, పై పోర్షన్ కు వెళ్లి చూశాడు. పై పోర్షన్ లో గల డోర్ కు వేసిన తాళం సైతం పగిలిపోయి ఉండగా చోరీ జరిగినట్టు గమనించాడు. లోనికి వెళ్లి బీరువా ఓపెన్ చేసి చూడగా బంగారు నగలు చోరీ జరిగినట్లు గమనించాడు. అలాగే కింది పోర్షన్ లో ఉన్న దుస్తులు సైతం ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సుమారు 15 నుండి 20 తులాల వరకు చోరీ జరిగి ఉంటుందని, తన భార్య తిరిగి ఇంటికి వస్తే దాచిపెట్టిన బంగారం పూర్తి వివరాలు తెలుస్తాయని బాధితుడు మల్లికార్జున్ తెలిపాడు. ఎస్సై ఉదయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిరుపేద కుటుంబానికి ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం

చందుర్తి,ఆగస్టు 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ గ్రామానికి చెందిన షేక్ నిజాముద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బాధిత కుటుంబానికి మర్రిగడ్డ ఉపాధ్యాయ బృందం పదివేల ఆర్థిక సాయం అందించారు. కాగా నిజాముద్దీన్ ముగ్గురు కుమార్తెలు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యసి స్తున్నారు. తండ్రి మరణానికి తోడు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో దాతలు ముందుకు రావాలని ఉపాధ్యాయులు కోరారు. ఇక్కడ ఉపాధ్యాయులు వినయ్ కుమార్, గంగ నరసయ్య, వేణుగోపాల్, జ్యోతి రాణి, సావిత్రి, సరోజ,పద్మ, కనకయ్య లు ఉన్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**
మండల నాగులపేట గ్రామంలో ఆధ్వర్యంలో బీడీ కార్మికులు వృద్ధులతో సమావేశం నిర్వహించి వృద్ధుల వికలాంగుల వితంతువుల చేయూత పింఛనుదారుల మరియు బీడీ,చేనేత,గీత కార్మికుల, "సన్నాహక సదస్సు "ను విజయ వంతం చేయాలని కోరారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి కొమ్ము శేఖర్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణం లోనీ జీఎస్ గార్డెన్ లో సెప్టెంబర్ 1న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు కోరుట్ల, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగు లతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారన్నారు. హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/, ఇతర ఆసరా పెన్షన్లు 4000/, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20, నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతులను, వికలాంగులను, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట



ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలన్నారు. ఎస్ఆర్డి జిఓను తక్షణమే ఇవ్వాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాదర్ భాయ్ విహెచ్పిఎస్ నాయకులు గట్ల సాయి ప్రసాద్ , ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్ధి సురేష్, జోగినపల్లి రామారావు, ఇల్లందుల వెంకటి, సింగిరెడ్డి గంగారెడ్డి, బుచ్చి రాజం, రాములు రాజిరెడ్డి హనుమంతు, చెవుల మధ్య రవి, ఆరెళ్ళి లత, ఈశ్వరమ్మ, వనిత, గంగు, శిరీష, లక్షి ్మ, మమత, సుప్రియ, కళావతితదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఐలాపూర్ లో సివిల్స్ రైట్స్ డే

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఓదెల రామకృష్ణ మాట్లాడుతూ బలహీన వర్గాల రక్షణ మాత్రమే కాదు బాధ్యతలను గుర్తు చేసుకోవడం, అంటరానితనం, కుల వివక్షలు మన అభివృద్ధికి అడ్డు గోడలని తెలియజేశారు. ప్రతి నెల చివరి రోజున జరుపుకునే ఈ దినోత్సవం ద్వారా మనం సమానత్వం, ఐక్యత, మానవత్వం విలువలను పెంపొందించాలని, అదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేందర్, కార్యదర్శి నవీన్, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా వేల్పుల రణధీర్

### కోకో ఆర్డినేటర్ గా ఎం,ఏ అబ్దుల్ నవీద్ ల నియామకం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం రోజున విడుదల చేశారు.. కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డి నేటర్ గా ఐలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, కో కో ఆర్డి నేటర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం,ఏ అబ్దుల్ నవీద్ లు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైనటువంటి రణధీర్, అబ్దుల్ నవీద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియాను మరింత పటిష్టంగా తయారు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే



అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మా నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు , కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## కట్లకుంట లో సివిల్ రైట్స్ డే

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కట్లకుంట గ్రామములో ఎస్. సి కాలనీ యందు సివిల్ రైట్స్ డే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మునిందర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అతిగొప్ప వరం పౌర హక్కులని, వాటిని కాపాడి, ప్రతి పౌరుడికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారి, సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బోయిని ప్రవీణ్, ఏఎస్ఐ పి. శంకరయ్య, ఏఎస్ డబ్ల్యూ శ్రీనివాస్, కార్యదర్శి ఆదిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆరకటికెలకు వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :**
ప్రభుత్వం నిర్వహిస్తున్న వైన్స్ టెండర్లలో ఆరెకటిక కులానికి 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆరెకటక సంఘ నాయకులు అన్నారు. శనివారం కోరుట్ల అరికటిక సంఘ భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరకటికలు మాంసవృత్తితో పాటు సార విక్రయిస్తూ జీవనోపాధి గడిపేవారని, ప్రభుత్వం సారను నిషేధించడంతో మాంసవృత్తిపై జీవన ఉపాధి సాగించడం భారంగా మారిందన్నారు. సార వృత్తి లేనివారికి ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, కానీ సారా వృత్తి జీవనోపాధి కలిగి ఉన్న ఆరెకటికలకు గత ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించక పోవడం శోచ నీయమన్నారు. ప్రభుత్వం వెనుకబడి ఉన్న ఆరికటికే కులస్తులను గుర్తించి వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గొడికే అశోక్ పట్టణ అధ్యక్షుడు రాజు, మోహన్ రాములు, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, మహేందర్ , రాజన్న, రమేష్, వంశీ , శంకర్, రాజేష్ పాల్గొన్నారు

## నేషనల్ ఇన్స్పైర్ స్కాలర్షిప్ లకు ఎంపికైన మాస్ట్రో కళాశాల విద్యార్థులు



**కోరుట్ల, ప్రభాతవార్త :**
దేశవ్యాప్తంగా సైన్స్ విద్యార్థులకు అందించే నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లకు కోరుట్ల పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ తెలిపారు. కళాశాలకు చెందిన నిహారిక, సీతారెడ్డి న్యూరెన్, సుష్మశ్రీ విద్యార్థులు ఇన్స్పైర్ స్కాలర్షిప్ లకు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ. 80 వేల చొప్పున 5 సంవత్సరాల పాటు 4 లక్షల రూపాయలు స్కాలర్షిప్ గా పొందుతున్నారన్నారు. ఇన్స్పైర్ స్కాలర్షిప్ లకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా వీర సేన యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పూజ

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో శనివారం రోజున వీర సేన యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అన్నప్రసాద పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ అన్నదానానికి స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, పూజలో పాల్గొన్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా, గత అనేక సంవత్సరాలుగా వీర సేన యూత్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీర సేన యూత్ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతి ఏటా గణపతి ఉత్సవాల్లో భాగంగా ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని, ప్రజలందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైంతుందని, భక్తులందరికీ గణేశుడి ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వీర సేన యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, ఇతర యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఐలాపూర్ లో ఈసీసీ డే కార్యక్రమం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఈసీసీ డే కార్యక్రమాన్ని స్థానిక అంగన్వాడి సెంటర్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను పిల్లల తల్లులకు వివరించారు. ఆటపాటలతో విద్య నేర్పించడం ప్రతి విద్యార్థిని అంగన్వాడీ కేంద్రానికి పంపే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అంగన్వాడీ టీచర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, సుజాత, కాలేశ్వరి, విమల, శైలజ సుమతి, ఆయాలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన చేపల చెరువు వివాదం

**-సమస్యను పరిష్కరించిన ఎస్ఐ రమేష్**

చందుర్తి ఆగస్టు 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కొత్తపేట కథలాపూర్ మండలం తుర్తి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో గల తీగల కుంట చెరువు వివాదం చందుర్తి పోలీస్ స్టేషన్ కు చేరింది, రెండు గ్రామాల మధ్య చెరువు ఉండడంతో ఈ చెరువు మాకే వస్తుందని రెండు గ్రామాలకు చెందిన ముదిరాజ్ కుల సంఘాల సభ్యులకు కొద్దిగా రోజులుగా ఘర్షణ జరుగుతుండగా కొత్తపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ లు చందుర్తి పోలీస్ స్టేషను ఆశ్రయించారు, దీంతో ఎస్ఐ రమేష్ ఇరువర్గాలను పిలిపించి తీగలకుంట చెరువుకు రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టేవరకు చెరువులోకి ప్రవేశించవద్దని తూర్తి వారిని ఆదేశించారు, నీటిపారుదల శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

## విద్యను బోధించే సమయంలో టీఎల్ఎం ముఖ్యపాత్ర వహిస్తుంది

**-చందుర్తి ఎంపీడీవో రాధ**

చందుర్తి,ఆగస్టు 30: ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే సమయంలో బోధన అభ్యాస సామాగ్రి (టి.ఎల్. ఎం) ముఖ్య పాత్ర వహిస్తుందని చందుర్తి ఎంపీడీవో రాధ,మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రాధ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన సమయంలో అభ్యాస సామాగ్రిని ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతమైన బోధన అందుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయుల తయారు చేసిన ప్రదర్శనలకు,సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో 9 పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ మోడీ కానుక విద్యార్థులకు సైకిల్స్ పంపిణి

**-బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే ఆలోచగా ఉచిత సైకిల్ ల పంపిణి కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్యం గా పెట్టుకున్నారని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి తెలిపారు. మోదీ కానుక పేరుతో ఇటీవల మండలం లోని పలు పాఠశాలల్లో ఎస్సీస్సి చదువుతున్న బాల,బాలికలకు అందించిన సైకిల్ లను శనివారం నుస్తులాపూర్ పాఠశాల లో చదువుతున్న వారి తల్లిదండ్రులకు అందించారు. సక్రమంగా పాఠశాలకు వచ్చే విదంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మంచిగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి తల్లిద్రండ్రులకు, గురువులకు, ఊరికి జిల్లా కు పేరు తీసుకురావడమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పిల్లలిచ్చే రిటర్న్ గిఫ్ట్ అని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ ఎం ఉప్పుల రవీందర్, స్థానిక బీజేపీ నాయకులు దుర్సెట్టి రమేష్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వేల్పుల ఒదయ్య,బొడ్డు అశోక్, సిద్ద శ్రీనివాస్, నవీన్ చారి, శృజన్, ఆవుల రాజు, పాఠశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అన్నదానం

రుద్రంగి ప్రభాత వార్త:



గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నెలకొల్పిన మట్టి గణనాథుడికి పాఠశాయాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపాధాయులు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ మాట్లాడుతూ పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గత 5 సంవత్సరాలుగా మట్టి గణనాథులను నెలకొల్పిపూజలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్,డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్పై చేసిన అట్రాసిటీ కేసు పిర్యాదును విచారణ జరపాలి

**-డిఎస్పీ రఘు చందర్ ను కోరిన టీడబ్ల్యూజేఫ్ జిల్లా కమిటీ**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యూనియన్ జగిత్యాల జిల్లా సభ్యుడు కుర్మ రమేష్ పై ఇటీవల రవాణా శాఖ ఉద్యోగి ఇచ్చిన తప్పుడు, ఉద్దేశ పూర్వక ఎస్సి/ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదుపై విచారణ జర్పించవలసిందిగా కోరుతూ శనివారం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సభ్యులు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ను వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ జిల్లా ఫెడరేషన్ తరపున ఇచ్చిన వినతి పత్రం మేరకు కేసుపై నిస్పక్షపాత విచారణ జరిపి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ వెంట టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు తోపాటు ఫెడరేషన్ సభ్యులు ఉన్నారు.

## చెంజర్లలో పౌరహక్కుల దినం

మానకొండూర్: ప్రభాతవార్త:

మండలంలోని చెంజర్ల గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గ్రామాలలో అంటరానితనం నిర్మూలించాలని,రెండు గ్లాసుల విధానాన్ని రూపుమాపాలని సూచించారు. గ్రామంలోని ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి,సిబ్బంది బాపుదేవ్,కాంగ్రెస్ నాయకులు సాయిరి దేవయ్య,దుడ్డెల కుమారస్వామి,గొల్లెన కొమురయ్య,తాళ్ళ కుమార్, సంపత్,బుర్ర చంద్రాకర్,అంబేద్కర్ సంఘం నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో బిజెపి రాస్తారోకో

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షుడు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంది రాజిరెడ్డి మాట్లాడుతూ బీహార్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖలకు బిజెపి పక్షాన ఖండించారు. .రాహుల్ గాంధీ తక్షణమే నరేంద్ర మోడీకి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మియాపురం లక్ష్మణా చారి,సొన్నాకుల శ్రీనివాస్, మార్కొండ రమేష్ పటేల్,కత్తి ప్రభాకర్ గౌడ్,ఆరెపల్లి సునంద్ కుమార్,ఆరెల్లి శ్రీహరి,గాడిచెర్ల భూమయ్య,ప్రదీప్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయి పరిశీలన

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని గ్రామాలలో గోదావరి తీర ప్రాంత లలో భారీ వర్షాల వలన,వరదలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసినట్టు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వలన ,వరదల వలన, గోదారి పరిసర ప్రాంతమైన పలు గ్రామాలలో ప్రధానంగా పత్తి, వరి పంటలు నీటిలో మునిగిపోయి, ఇసుక మేటలు వేసి, కోతలు జరిగి దెబ్బతినడం జరిగిందని,దీనికి సంబంధించిన ప్రాథమిక పంట నష్టం అంచనా వేసి వాటి వివరాలు ప్రభుత్వ నికి గ్రామాల వారిగా ఇదివరకే పంపడం జరిగింధని తెలిపారు. నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శనివారం రోజు మంగేల క్లస్టర్ ఏఈఓ అయ్యోరీ వినోద్ తో కలిసి కమ్మునుర్, తాళ్ళధర్మారం,చిత్రవేణిగూడెం , రంగసాగర్ గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఆర్ ఐ శ్రీనివాస్, ఏఈఓ వినోద్, మరియు ఆయా గ్రామాలగ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు బహుకరించిన మాజీ సర్పంచ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో మాజీ సర్పంచ్ పొగళ్ల



సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి కూతురు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 510 పైన మార్కులు తెచ్చుకున్న వారికి ప్రోత్సాహంగా 5000 రూపాయలు బహుకరణ అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి ఈ పారితోషకంతో పాటు గ్రామంలో చాల అభివృద్ధి పనులు చేశారని గ్రామంతో పాటు పాఠశాల విద్యార్థినిలకు పరీక్ష సమయాలలో తమ సొంత ఖర్చులతో ఆటో రవాణా కల్పించాలని గుర్తుచేశారు అనంతరం తల్లిదం డ్రులు ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ని అభినందించి సన్మానించారు. మాజీ సర్పంచ్ పొగళ్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జీవన్ రెడ్డి సహకారంతో 80 లక్షల పనులు చేశామని ఇందులో భాగంగా స్కూల్ లో చాలా నిధులు సమకూర్చుకొని పాఠశాలని ఈ విధంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు గతంలో ఈ పాఠశాలలో హై స్కూల్ లేనందున మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి చొరవతో హై స్కూల్ ప్రమోట్ చేయించారు అని గుర్తు చేశారు అనంతరంమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పోరండ్ల గ్రామంతో అనుబంధం అందరితో సత్సంబంధాలు ఉన్నాయి గుర్తు చేసుకున్నారు ప్రభుత్వ పాటశాలలో విద్యార్థి విద్యార్థినులు 20 మందికి పైగా 510 పైన మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ తో పాటు నియోజకవర్గానికి ఒక ఇంటి గ్రేడేట్ స్కూల్స్ ప్రభుత్వం నిర్మిస్తుంది అన్నారు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు ఇచ్చి పాటశాల మరమ్మత్తులు చేపట్టింది అని పోరండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో మరుగుదొడ్ల నిర్మాణం నా బాధ్యతగా తీసుకుంట మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తానన్నారు విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

## రాంరావుపల్లెలో సివిల్ రైట్స్ డే

చందుర్తి,ఆగస్టు30: ప్రభాత వార్త:

చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో శనివారం( సివిల్ రైట్స్ డే ) పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు పౌరులు తమ హక్కులను పొందాలని డిప్యూటీ తాసిల్దారు శ్రీలత,ఆర్ ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ ఆనంద్ అన్నారు.చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో పౌరుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తిరుపతి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పాలిట శాపంగా సీపీఎస్

## టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అన్నారు.మెటుపల్లి యూనిట్ శాఖ ఉద్యోగుల కార్యవర్గ సమావేశము మెట్టుపల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి,కార్యదర్శి హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ఏర్పాటు చేయగా.. టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డిలు హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సిపిఎస్ రద్దు చేసి,పాత పెన్షన్ విధానం అమలు, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. తదుపరి టిఎన్జీఓ,టీజీవో,ట్రెసా నాయకులు మెటుపల్లి యూనిట్ ఉద్యోగులతో కలిసి పాత పెన్షన్ సాధన పోరాట సభ గోడప్రతి ని ఆవిష్కరించారు.సెప్టెంబర్ 1తేదీన పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 9.00 గంటలకు నల్ల బ్యాడ్జీలు, నల్ల డ్రెస్సులతో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని, అనంతరం అదే రోజు



మధ్యాహ్నం 03.00 గం. లకు హైదరాబాదులో ఆర్టిసి కళాభవన్ వద్ద టీజీఈజెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభ కు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు, కాంట్రాక్ట్,ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ. వకీల్, టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,ఉపాధ్యక్షులు విజేందర్, అశోక్ రాజు,టిఎన్జీఓ నాయకులు మహమూద్,సాహెద్ బాబు, రవీందర్,మధుకర్,ఇంద్రజ, మోహన్,రాజేష్, ఖాజా ఫకృద్దీన్,యశ్వంత్,రవి,శ్రీనివాస్, నర్సయ్య, రమేష్,భూమేష్, సల్మన్,అజహరుద్దీన్,రవిబాబు, జమున,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించిన సీఐ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించిన సీఐ అనిల్ కుమార్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శనివారం మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు నారాయణ, పి టి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులందరి సహకారంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల కబడ్డీ ఆట అందర్నీ ఆకట్టుకున్నది .రాష్ట్రస్థాయి లో వివిధ క్రీడలలో పాల్గొన్న విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆల్ రౌండర్ గంగాధర్ పాఠశాలకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు వ్యాయామ ఉపాధ్యాయులైన జ్ఞానేశ్వర్ ను సన్మానించరు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ... క్రీడలు మన జీవన నైపుణ్యాన్ని అభివృద్ధి పరుస్తాయని, క్రమశిక్షణను నేర్పుతాయని ,మన జీవన ఒరవడిని మార్చి ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దుతాయని, ప్రతి విద్యార్థి ఒక నైపుణ్యాన్ని పొందాలని, ఎలాంటి క్రీడా అయినా చిత్రలేఖనం, గానము ,నాట్యము, క్రీడల్లో ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు. క్రీడలు మానవ జీవితాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయని ప్రతి ఓటమి నుండి గెలుపుకు మార్గం చూపిస్తుందని ఓటమి వల్ల కృంగిపోకూడదని విజయానికి పలు విధాల కృషి చేయడానికి కీడలే మనకు మార్గదర్శనం చేస్తాయని విజయం రాగానే పొంగిపోకుండా వినయంగా ఉండడానికి కూడా ఈ క్రీడలే స్ఫూర్తినిస్తాయని తెలిపారు . ప్రస్తుతం ప్రభుత్వం రెండు శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల్లో కల్పించడం ఎంతో గొప్ప విషయం. విద్యార్థులు సెల్ ఫోన్ వాడడం తగ్గించాలని సూచించారు. సెల్ ఫోన్ నుండి మంచి సమాచారాన్ని మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపా ధ్యాయులు ఎ.నాగభూషణం ఉద్యోగ విర మణ సన్మాన మహోత్సవం స్థానిక గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రధానోపాధ్యాయులు కె.సర స్వతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉపాధ్యాయున్ని ఎడ్ల బండిపై మేళా తాళాలతో ఘనంగా ఊరేగింపుగా తీసుకొచ్చి ఉపాధ్యాయున్ని సన్మానించారు.ఈకార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అభ్యంతరాలపై అఖిలపక్ష సమావేశం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఓటర్ జాబితా అభ్యంతరాలపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాలలో మృతి చెందిన ఓటర్ల పేర్లను తొలగించలేదని తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో ఒక పేరు రెండుసార్ల వచ్చిందని అధికార దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ రెడ్డి ఏపీఓ శ్రీనివాస్ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ మిరియాల్కర్ బాలాజీ, తిరుపతి పూజ విమల, చింతల పరుశురాములు తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ప్రభాతవార్త కొనరావుపేట:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపై రాహుల్ గాంధీ స్టేజి పై నుండి కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ కోనరావుపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ బీహార్ ఎలక్షన్ క్యాంపెయిన్ లో ఓటు యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ స్టేజి పైనుంచి కాంగ్రెస్ నాయకులు



ప్రధానమంత్రి మోడీ తల్లి పై చేసిన వాక్యలకు నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేసిన తెలిపారు. సందర్భంగా బిజెపి నాయకులు సురేష్ గౌడ్ శ్రీనివాస్ జలంధర్ జింక వెంకటి నోముల భాస్కర్ పొన్నం మహేష్ నరసయ్య మైపాల్ తదితరులు ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఓటర్ల విభజన సరిచేయాలని పిర్యాదు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఓటర్ల విభజన ఇష్టారాజ్యంగా చేసారని, వాటిని సరిచేయాలని అంబేద్కర్ సంఘం నాయకులు,ఒకటవ, రెండవ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి మహేష్ కు శనివారం ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక వార్డులో ఓటర్లకు సంబంధించిన పేర్లు,మరో వార్డులో రావడం సరికాదని,రెండు వార్డుల ఓటర్ లిస్ట్ డ్రాప్టింగ్ సరి చేయుటకై ఫిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో నేరెళ్ల ప్రభాకర్,నేరెళ్ల లక్ష్మణ్,నేరెళ్ల శ్రీనివాస్, పసుల సుమన్,అంబటి చంద్రమోహన్,నేరెళ్ల శ్రీధర్, ఉమ్మడి సుధాకర్,పురె రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరపాలి

-సిఐ అనిల్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వచ్చే నెల 6న జరిగే వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,దీనికి గాను ప్రజలంతా సహకరించాలని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు.పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శనివారం పీస్ కమిటీ సభ్యులతో సిఐ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..వినాయక నిమజ్జనం రోజున మిలాద్ ఉన్ నబీ ఉన్నందున,ఎలాంటి భేషజాలు లేకుండా పండగలు శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పీస్ కమిటీ సమావేశం లో ముస్లిం పెద్దలతో ప్రత్యేకంగా మాట్లాడారు.గణేష్ నిమజ్జనం దృష్ట్యా ఎవరూ కూడా మత ఘర్షనలకు వెళ్లవద్దని,ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే మెసేజులు పోస్ట్ చేస్తే స్పందించవద్దని కోరారు.నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేందుకు ముస్లిం కమ్యూనిటీ నాయకులు,మత పెద్దలు సహకరించాలని,ప్రతి ఒక్కరూ నిబందనలు పాటించాలని సూచించారు. ఈసమావేశంలో ఎస్ఐ కిరణ్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నది పరివాహకాల్లో వరద నీరు వచ్చే అవకాశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని మల్కాపూర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీలలో రాత్రి సమయంలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని రామగుండం తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు నుంచి వరద నీళ్లను వదిలినందు వల్ల, వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్స్ ఎత్తి నీళ్లు కిందకు 6.0 లక్షల క్యూసెక్కుల కంటే అధికంగా వదిలే అవకాశం ఉన్నందున, పార్వతీ (సుందిల్ల) బ్యారేజ్ అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన ఆయా ప్రాంతాల్లో వరద నీరు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపటలు పట్టే వారు, పశువులు గానీ, గొర్రెలు గానీ, పల్లె కాపరులు, గొర్రెల కాపరులు, రైతులు నది పరివాహక ప్రాంతానికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ హెచ్చరికలు గోదావరి నదికి వరదలు ఉన్నన్ని రోజులు అక్టోబర్ చివరి వరకు వర్తిస్తాయని తెలిపారు.

## చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూక్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం

*సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 30, ప్రభాతవార్త.*

వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయంసిరిసిల్ల పట్టణానికి



చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకుచిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెనుగువానిపల్లె లో పౌర హక్కుల దినం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని తెనుగువానిపల్లె లో శనివారం పౌర హక్కుల దినం నిర్వహించారు.రెవెన్యూ గిర్ధవార్ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు కలిసి మెలసి ఉండాలన్నారు. కుల మతాలకు అతీతంగా ఒకరినొకరు గౌరవించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై నేరెళ్ల రాజయ్య, కార్యదర్శి గిరిజా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని వల్లంపట్ల, దాచారం,బోటిమీదిపల్లె గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకుంటాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె నర్సింహా రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు, నాయకులు కేతిరెడ్డి నర్సింహా రెడ్డి,రమేష్,అశోక్,మల్లేశం, బాబు,ముత్తయ్య పాల్గొన్నారు.

## ఎదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*పెన్ పహాడ్, ఆగష్టు 30 ( ప్రభాత వార్త)*

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాల, ధూపహాడ్, న్యూ బంజారా హిల్స్, జల్మాల్ కుంట తండా, గూడెపుకుంటా గ్రామపంచాయతీలో శనివారం ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతుందని, మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, ధూపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు జూకూరి గాంధీ, దాచేపల్లి భరత్, గార్లపాటి స్వర్ణ, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భూక్య శివ నాయక్ వివిధ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాదేశిక గ్రామాలలో బిజెపి సమావేశం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపురం, వంతడప్పుల గ్రామాలలో భారతీయ జనతా పార్టీ కార్య కర్తల సమావేశం శనివారం నిర్వహించారు. మండల అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ అడిచర్ల రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,దేశెట్టి శ్రీనివాస్, చిమ్మన గొట్టు శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ కాటపెల్లి రవీందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు, పండుగ నరేష్,వెంగళం అంజయ్య,యాద ఆంజనేయులు,దుర్మట్ల కనుకయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మరొకరికి దృష్టి దానం

*బీబీనగర్, ఆగష్టు 30 ప్రభాతవార్త:*

నేత్ర దానం చేయడం వల్ల మరొకరికి దృష్టి దానం చేసినట్లు అవుతుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో నేత్రదానపక్షోత్సవలను శనివారం ఎయిమ్స్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు నేత్రదానం గురించి అవగాహన కల్పించారు. కార్నియల్ దానాల అత్యవసర అవసరాన్ని వివరించారు. దేశంలో ఏటా లక్ష కార్నియల్ మార్పిడి అవసరమవుతుందని, సంవత్సరానికి దాదాపు 25 వేలు మాత్రమే కార్నియల్ అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధారాం ఎస్ జాతి మాట్లాడుతూ ఒకే వ్యక్తి ఇద్దరు వ్యక్తులకు దృష్టిని ఇవ్వగలరని తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ సివ మృదుల, డాక్టర్ కళ్యాణి నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ హరి కుమార్, డాక్టర్ రాఘవేంద్రరావు విద్యార్థులకు సిబ్బందికి సమాజంలో అవగాహన పెంచేలా ప్రేరేపించారు. ఈ కార్యక్రమం ద్వారా కళ్ళు దానం చేయడం అంటే దృష్టి దానం చేయడం అనే సందేశాన్ని అందజేసింది. అవగాహన కార్యక్రమం తో పాటు రంగోలి పోటీలు, పోస్టర్ పోటీలను, కరపత్రాల పంపిణీ ద్వారా నేత్రదాన అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, డాక్టర్ నితిన్ అశోక్ జాన్ డీన్, డాక్టర్ బిపిన్ పి. వర్గీస్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్), ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ఆప్తాల్మాలజీ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధరామ్ ఎస్. జాతి, అధ్యాపకులు, వైద్య నర్సింగ్ విద్యార్థులు, నర్సింగ్ అధికారులు, ఎయిమ్స్ సిబ్బంది,రోగి సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*రామన్నపేట ఆగష్టు 30 ప్రభాతవార్తామన్నపేట*

మండల వ్యాప్తంగా అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిఅని అన్నారు.ే




## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ నాయకులు సమావేశం.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల,నాయకుల సమావేశం జరిగింది.ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సమావేశానికి పార్టీ ఇంచార్జ్ లు హాజరై టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడగల మానస రాజు,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మాజీ సర్పంచ్ అంకరపు రవీందర్,టౌన్ అధ్యక్షుడు బండి జగన్,నాయకులు కందుకూరి రామ గౌడ్,ఆసాని శ్రీకాంత్ రెడ్డి,నవీన్ రెడ్డి,జ గత్,భాన ఎమూర్తి,కనకరాజు,అనిల్ గౌడ్,కోడం సంధ్యారాణి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిని రాహుల్ గాంధీ దూషించడం పట్ల తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిజెపి నేతలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల అంజి గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు ,మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు,కోస్నీ వినయ్ యాదవ్,రెడ్డిమల్ల ఆశీర్వాద్,సిలివేరి ప్రశాంత్,కాలి చరణ్,ఇటుకల మహేందర్,మధుసూదన్,మిరల ఎల్లయ్య,నాగుల శ్రీనివాస్,సురేష్ రెడ్డి,కర్నె గణేష్,గోనపెల్లి శ్రీనివాస్, జిందం సంతోష్,బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దానం చేశారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాహుల్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా అధ్యక్షులు వజిద్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంట అశోక్, మల్లేష్ యాదవ్, విగ్నేష్, రవీందర్, పూల్యా నాయక్, బాలరాజు, నరేష్ లు పాల్గొన్నారు.

## కాల్వ పనులు పరిశీలన

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ చింతలచెరువు కాలువ పనులను కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు శనివారం పరిశీలించారు. చింతల్ చెరువు నుండి నమాజ్ చెరువు కు వచ్చే కాలువకు పైపులు అడ్డంగా ఉండి నీళ్లు చెరువులోకి రావడం లేదని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సొంత డబ్బులతో జెసిబి ద్వారా కాల్వకు అడ్డంగా ఉన్న పైపులను తొలగించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ప్రాంత ఎమ్మెల్యే కేటీఆర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ వెంట బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాపా గారి వెంకటస్వామి గౌడ్, పెద్దవేని వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు, నాయకులు లింగన్న గారి దయాకర్ రావు, బండ రమేష్, మాజీ కమలాకర్ రెడ్డి, లింగం యాదవ్, ఎగదండి స్వామి, ఐలేని నరసింహారావు, రాజు లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నగరంలో పటిష్టంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సమీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:



నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, పటిష్టం చేపట్టాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరుపై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రాజ్య లక్ష్మి ్మ కాలనీలోని హస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియాలను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మంత్రి సురేఖను కలిసిన పెన్షనర్ల జిల్లా నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేవాదాయశాఖకు చెందిన ధర్మపురి, యాదాద్రి,వేములవాడ, భద్రాచలం దేవాలయాల్లో పనిచేసిన పెన్షనర్లకు ఆరోగ్యకార్డులు జారీ చేయాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను హైదరాబాద్ లో శనివారం కలిసి వినతిపత్రంను అందజేసినట్లు జగిత్యాల జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు,రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత రావు,జగిత్యాల పెన్షనర్ల నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం,పి.సి.హన్మంత రెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు,దిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి

**-జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా వాటి స్థానంలో డబుల్ బెడ్ లు నిర్మించడంతో వెంటనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు శనివారం లేఖ రాశారుఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పట్టణానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో ఇల్లులేని నిరుపేదలను గుర్తించి మల్యాల ఆర్ ఎం లోని నూకపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో లేఅవుట్ తో కూడుకొనినటువంటి దాదాపు 100 చదరపు గజాలతో ప్లాట్స్ కేటాయింపు చేసి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా గృహ నిర్మాణాలు మంజూరి చేయబడినప్పటికి గృహాలు ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణాలు పూర్తి చేసుకోలేకపోవడంతో తదుపరి కాలంలో రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏర్పడినటువంటి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరి చేయబడినటువంటి దాదాపు 2000 వరకు ఉన్నటువంటి ఓపెన్ ఫ్లాట్స్ తోపాటు ఇతర యథాస్థితిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను కూడా సేకరించి నిర్మాణాలను కూడా తొలగించి ఆ స్థలములో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టబడటం జరిగింది తదుపరి కాలంలో అట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల మంజూరిని జగిత్యాల పట్టణంలోని ముందుగా 2008లో మంజూరి కాబడిన ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్దిదారులను కాకుండ ఇతర లబ్దిదారులను గుర్తించి,2023 శాసన సభ ఎన్నికలకు ముందుగా మంజూరు చేయటము జరిగింది కాని వాస్తవముగా ఇళ్లులేని నిరుపేదలుగా 2008లో గుర్తింపబడినప్పటికీ అప్పటి నుండి ఇంటి మంజూరుకు సంబంధించి ఇంతవరకు ఏవిధమైన ఇండ్ల నిర్మాణం మంజూరి డబుల్ బెడ్ రూమ్ ల మంజూరి చేయబడలేకపోవుటతో నిరాశ్రయులుగా మిగిలిపోయారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

**-పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ రవీందర్(బీర్పూర్ పోలీస్ స్టేషన్), హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్(సారంగాపూర్ పోలీస్ స్టేషన్) లను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ .ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ రవీందర్,హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వేణు మరియు, కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో అన్ని పార్టీల సమావేశం

**-ఓటర్ జాబితాపై చర్చ**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున ఎంపిడిఓ స్వరూప అధ్యక్షతన ఓటర్ జాబితాపై అన్ని పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు హాజరై ఓటర్ లిస్టు సంబంధిత అంశాలపై చర్చించారు. ముసాయిదా ఓటర్ జాబితాపై ప్రజలు చేసిన అభ్యంతరాలను అధికారులు స్వీకరించారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను సిద్ధం చేయనున్నట్లు సమావేశంలో తెలియజేశారు. అధికారుల ప్రకటన ప్రకారం తుది ఓటర్ లిస్ట్ సెప్టెంబర్ 2న ప్రచురించబడనుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్‌గా సతీష్

మానకొండూర్: ప్రభాతవార్త:

యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ ను నియమించారు. నా నియామకానికి సహకరించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కడి శివచరణ్ రెడ్డి.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీద్ ఖాన్, రాష్ట్ర సెక్రటరీ ఉమ్మెంతల శ్యాంసుందర్, మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రం వాసు,తాళ్లపల్లి శ్రీకాంత్, అరవీంద్,సిద్ధార్థకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

జగిత్యాల రూరల్-ప్రభాతవార్త:

పతి ఉద్యోగికి తన ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ సహజం అని కానీ ఆ ఉద్యోగ ధర్మంలో ప్రజల మన్ననలను పొందడం అత్యంత ముఖ్యం అని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు శనివారం రోజున జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో జగిత్యాల జిల్లా సెర్ప్ డిపియం దేశ్ పాండే విజయభారతి పదవీ విరమణ సన్మాన మహిత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సంస్థ లో గత 24సంవత్సరాలు గా వివిధ హోదాల్లో విదులు నిర్వహించి పేదల తో మమేకమై చక్కటి విధులు నిర్వహించి మంచి మన్ననలు పొందిన విజయ భారతి కి అభినందనలు తెలియజేశారు జడ్పీ అదనపు సి.ఇ. ఓ నరేష్ మాట్లాడుతు సెర్ప్ లో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేశారని విజయలక్ష్మి ్మ సేవలు ఎనలేనివని అన్నారు అనంతరం విజయభారతిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఆర్.డి.ఓ రఘువరణ్ డిపిఓ మధుసూదన్ జిల్లా పరిషత్ ఆధనపు అధికారి నరేష్ ఎపిడీ సునీత జిల్లా డి.పి యం లు రమేష్ నారాయణ నాగేశ్వర్ రావు,డి. పి. ఓ. మదన్ మోహన్, సెర్ప్ ఏపిడి సునీత, శ్రీనిధి ఆర్. యం. రామ్ నారాయణ సెర్ప్ జాక్ యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి దాస్ మరియా మొహాన్ తిరుపతి ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల మెదక్ ములుగు జిల్లా ల నుండి సెర్ప్ అధికారులు జగిత్యాల జిల్లా ఏపీఎం లు సి. సి.లు యం.సి. సి. లు స్త్రీనిది సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది స్వచ్ఛ భారత్ సిబ్బంది జాబ్స్ వింగ్ సిబ్బంది జిల్లా సమాఖ్య సిబ్బంది మండల సమాఖ్య సిబ్బంది వి.ఓ. ఏ లు పలువురు సిబ్బంది పాల్గొన్నారు



## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివ వీధిలోగల విఘ్నేశ్వరునికి శనివారం నాలుగవ రోజు భోగాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అల్పాహారము ఏర్పాటు చేశారు. జయస్ మ్యూజిక్ అధినేత జవ్వాజి సుగుణాకర్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వయోవృద్ధుల పోషణకు ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ,సంక్షేమ చట్టం 2007 అమలు తీరు, ట్రిబ్యునల్ ఉత్తర్వులు,అమలుపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల బాగోగులు చూడడం లేదని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని బలవంతంగా ఆస్తి పత్రాలపై సంతకాలు చేయించుకుంటున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కు చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వాదోపవాదాల తర్వాత వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమానికి మెయింటెనెన్స్ సొమ్ము ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఉత్తర్వులు వెలువరిస్తుందని తెలిపారు. అయితే ఈ తీర్పులను ఒకటి రెండు నెలలు అమలు చేసి తరువాత బేఖాతరు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.అందువల్ల తల్లిదండ్రులు వయోవృద్ధులు కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, రెవిన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి ఒక్కో అధికారి బృందంగా ఏర్పడి ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వయోవృద్ధుల యోగక్షేమాలను ఈ బృందం పర్యవేంచి నివేదిక సమర్పించాలన్నారు.తద్వారా ఈ చట్టం పటిష్టంగా అమలు జరిగే అవకాశం ఉందన్నారు. అంతిమంగా అధికారులు వయోవృద్ధులకు న్యాయం చేయాలని తెలిపారు.అదేవిధంగా వయోవృద్ధుల కేసులకు సంబంధించి ఆర్డీఓ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ లో ప్రతి శనివారం నిర్వహించే విచారణ సమయంలో ఒక పోలీస్ అధికారికి విధులు కేటాయించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీచేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్మును తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఈ ఆదేశాలపై వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సిపి గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, అడిషనల్ డీఆర్డీవో రవి కిరణ్, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జనార్దన్ రావు,రామేశం, రాధ పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగంలో అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన చింతపల్లి శ్రీమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.శనివారం నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓగా విధులు నిర్వహించిన శ్రీమతి మహిళలతో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని



అన్నారు.ముఖ్యంగా శుక్రవారం సభలకు ఎక్కువమంది మహిళలను ఆహ్వానించి వారిలో చైతన్యం నింపారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనివార్యమని, వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పోటీతత్వాన్ని అలవర్చాలని, వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొనేదందుకు ప్రోత్సాహం అందించడంతోపాటు సంబంధించినటువంటి సమాచారాన్ని అందించినట్లయితే తప్పనిసరిగా విజయం సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించాలని వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయవచ్చన్నారు.ముఖ్యంగా విద్యార్థుల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించవచ్చని అభిప్రాయపడ్డారు.నేటి సమాజంలో విద్యార్థులు పోటితత్వాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవడమే కాకుండా పోటీ పరీక్షలలో పాల్గొని వివిధ ప్రతిభా ఆధారిత కార్యక్రమాలలో పాల్గొని పై చెయి నిరూపించాలని సూచించారు.విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొందించడం లక్ష్యంగా ప్రముఖ సైకిల్ కంపెనీ సైకిల్ కంపెనీ బిఎస్ఏ హర్క్యులేస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ వ్యాసాలను రూపొందించిన ఎం.ఆరాధ్య, బి.అక్షిత్ ప్రథమ ద్వితీయ స్థానాలను నిలవడమే కాకుండా సైకిల్స్ గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 20 పైగా విద్యార్థులు చాలా చక్కటి వ్యాసాలను రూపొందించి ప్రోత్సాహక బహుమతులను గెలుచుకున్నారనీ తెలిపారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బిఎస్ఏ హర్క్యులెస్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,హర్క్యెస్ కంపెనీ ప్రతినిధి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడికల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని తాడికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం బిజెపి పార్టీ నాయకులు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ హాజరై మాట్లాడారు పదవ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మోడీ కానుకగా 27 సైకిలను పంపిణీ చేశామని, ఇతర తరగతులు చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు కూడా ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యా కిట్లను అందించి ఆలోచన ఉన్నారు అని తెలిపారు. విద్యార్థినిలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్, వడ్లకొండ రాజేందర్, వెంగల ప్రవీణ్, మొలుగూరి ప్రశాంత్, కొమ్ము సాగర్, ఉషాకోయిల మహేష్, వెంగల మహెందర్, మొల్గూరి రాములు, వెంగల ప్రవీణ్, మెడిశెట్టి రాజేష్, చెరుకు శివ, సాగర్ విద్యార్థులు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## గణపతి పాటను ఆవిష్కరించిన పారమిత చైర్మెన్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి పాటను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఆవిష్కరించారు.. నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కిట్ల చరణ్ ఆలపించి నటించినఎలుక మీద రావయ్యా ఓ గణపయ్యా" అనే గీత పోస్టర్,యూట్యూబ్ మాధ్యమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఒక ప్రత్యేక కార్యక్రమంలో శనివారం ఆవిష్కరించారు.చక్కటి సంగీతాన్ని అందించిన చిన్నారి చరణ్ ను పారమిత విద్యాసంస్థల చైర్మన్,డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ,హన్మంత రావు, విద్యార్థి తండ్రి కిట్ల శ్రీనివాస్,పి.డి. రామానంద తీర్థ లు అభినందించారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలిపారు.ప్రజలంతా సమానమేనని పౌర హక్కులను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు.

## ప్రభుత్వ పాఠశాలకు 20 కుర్చీల బహుకరణ

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వర్గీయ ఇందుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దేశిని చిన్న మల్లయ్య జ్ఞాపకార్థం వారి యొక్క కుమారుడు దేశిని లక్షీ ్మనారాయణ పాఠశాల విద్యార్థులకు 20 కుర్చీలు శనివారం రోజున బహుకరించటం జరిగింది. నిత్యం వరండాలో కింద కూర్చున్న పిల్లలను చూసి 20 కుర్చీలను తన సొంత ఖర్చులతో సమకూర్చడం జరిగింది. అందుకు వారికి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారు అతి త్వరలో పాఠశాలను సందర్శించి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నచో సమకూరుస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని పావని గారు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష ్మణ్ రావు, పొన్నం అమరేందర్, దేశిని రాజయ్య, ప్రధానోపాధ్యాయులు విక్రమ్ కుమార్, బాల్ రెడ్డి ,అరుణ పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

-- ఎంపిడివో సునీత



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రచురించిన ఓటర్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని హుజురాబాద్ ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. శనివారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆమె స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పైన అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా తెలపాలని అన్నారు. మండలంలో 196 పోలింగ్ బూత్ లు, 196 వార్డులు ఉన్నాయని ఆమె అన్నారు. ఎన్నికల సంఘం ప్రతి విషయాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించిందని, అందువల్లనే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులకు ఫిర్యాదు ద్వారా తెలియజేయాలని, వాటిని పరిష్కరిస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ సాగి సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, రాజకీయ పక్షాల ప్రతినిధులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, డిసిసి జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, డిఎస్పీ నాయకులు రామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశమైన ఎంపిడిఓ

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ అధ్యక్షతన శనివారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వార్డుల వారిగా ఓటరు జాబితా తయారు చేసిన వాటిలో కుటుంబం యూనిట్ గా తీసుకొని వార్డుల వారిగా చేసిన వాటికి రాజకీయ పార్టీల అభ్యంతరాలు చెప్పడం జరిగింది. వాటిని పంచాయితీ సెక్రటరీలు, కారోబార్లు తక్షణమే ప్రతి వార్డులో కుటుంబాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుండి మాజీ పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, గెల్లు శ్రీనివాస్, బిజెపి నుండి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, నాయకుడు మోటం శ్రీనివాస్, దాసారపు అశోక్, బిఆర్ఎస్ నుండి ఒరెం భాను చందర్, తాళ్ళపల్లి మహేష్, రెడ్డి రాజుల బిక్షపతి, సిపిఐయు నుండి పిల్లి రవి యాదవ్ లు పాల్గొన్నారు.

## కొండపాకలో పౌర హక్కుల దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కొండపాక గ్రామంలోని దళిత కాలనీలో మండల తహశీల్దార్ ఆదేశానుసారం అన్ని శాఖల అధికారుల సమక్షంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు దళితులతో మాట్లాడుతూ దేవాలయాల్లో ప్రవేశ నిరాకరణ, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, దళితుల పై దౌర్జన్యాలు, కులం పేరుతో దూషించినట్లయితే తెలపాలని కోరగా, వారు పై అంశాలలో ఏ ఒక్క సమస్యపై ఇబ్బంది జరుగలేదని దళితులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, ఏఎస్ఐ వెంకట రెడ్డి, పంచాయితీ కార్యదర్శి హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

## కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన సిఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ అభినందించారు. విశ్వేశ్వర్ గురువు ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఇంటర్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ నిర్వహించడం జరిగింది. జమ్మికుంట నుండి మాస్టర్ సుంకరి యాదయ్య ఆధ్వర్యంలో పిల్లలు గోల్డ్ మెడల్స్ సాధించుకోవడం జరిగింది. గోల్డ్ మెడల్స్ సాధించినందుకు పిల్లలను పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు.

## ఓటర్ల జాబితా అభ్యంతరాల పై సమీక్ష సమావేశం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు శనివారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు ఓటర్ల జాబితాలోని పలు లోపాలను ఎత్తి చూపుతూ, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు. వారు ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు, వివాహమై అత్తగారింటికి వెళ్లిన మహిళల ఓట్లు, తప్పుగా నమోదు అయిన ఇంటి పేర్లు, ఒక వార్డులో ఉన్న ఓట్లు మరొక వార్డు లో ఉండటం వంటి సమస్యలను ప్రస్తావించారు. ఎంపిడివో బాబు పార్టీ ప్రతినిధులకు సూచనలు చేస్తూ తన పరిధిలో ఉన్న లోపాలను సరి చేస్తామని, మిగతా వాటిని ఎన్నికల సంఘానికి పంపిస్తామని తెలిపారు. పార్టీ ప్రతినిధులు తెలిపిన అభ్యంతరాలను మండల తహశీల్దార్ సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. తహశీల్దార్ తగు సూచనలు చేశారు. అదే విధంగా ఓటరు జాబితాలో ఉన్న తప్పులను వెతికి బిఎల్వోలకు అందజేయాలని తహశీల్దార్ సురేష్ సూచించారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాను సవరించడం ద్వారా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీఓ చేతన్ రెడ్డి, సూపరిండెంట్ కరన్ సింగ్, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**గంగాధర, ప్రభాత వార్త:**

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ భవనంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, విద్యావైద్య రంగాల్లో సమాన అవకాశాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని సమాజం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే రిజర్వేషన్లు అమల్లోకి వచ్చి నేటి వరకు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. సమానత్వం కొంత వరకు ఉన్నప్పటికీ, ఇంకా కులమత భేదాలు, అంటరానితనం పూర్తిగా నిర్మూలించబడలేదని అభిప్రాయపడ్డారు. చదువే మూలం, ఉద్యోగమే విలువ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కళావతి, ఎంపీఓ గౌరి రమేష్, ఆర్ఐ సంతోష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గంగాధర ప్రవీణ్, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు, గ్రామ శాఖ ప్రతినిధులు, మాజీ ఎంపీపీ కిషన్, గ్రామ కార్యదర్శి సాయికుమార్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



బోధన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రారంభించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం జరుగుతుంది. దాంట్లో భాగంగా బుధవారం జమ్మికుంట మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ లో వంగ శ్రీమాన్ 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ కోరపల్లి పాఠశాల నుండి జిల్లా స్థాయిలో జరిగే హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కి సెలెక్ట్ కావడం జరిగింది. జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వంగ శ్రీమాన్ ను అభినందించారు.

## పోలింగ్ స్టేషన్లు, ఓటర్ జాబితా పై పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతి ఓటర్ల జాబితా-2025 పై ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. విజయ్ కుమార్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమస్త రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్, కాంగ్రెస్ పార్టీ తరపున దొగ్గల భాస్కర్, బిఎస్పి పార్టీ మండల అధ్యక్షులు దాసారపు మహేందర్, సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు గజ్జ ఐలయ్య, సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు శీలం అశోక్ తదితరులు హాజరయ్యారు.

## గణపతి మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ కోరుట్ల లోని పలు గణపతి మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు యూత్ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట సిఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది ఉన్నారు

# పెద్దపల్లి వార్త

## ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:
ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సూచించారు. శనివారం పెద్దపల్లిలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)పై మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మెల్యే మున్సిపల్, పోలీసు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సెప్టెంబర్ 5న గణేష్ నిమజ్జన శోభయాత్రను ముగించుకొని, ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో సింగరేణి వారి సౌజన్యంతో 2 భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు, శానిటేషన్ పనులు సైతం చేయడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, మస్రత్, బొంకూరి అవినాష్, డి.జగదీష్, మసూద్, ఏఈ శ్రీనివాస్ తదితరులున్నారు.

## తెలంగాణ స్టెమ్ సూపర్ స్టార్ చాలెంజ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ 2025

జూలపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపల్లి మండల స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ శనివారం ఉదయం ఎమ్మార్సీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. సరస్వతి పాల్గొని ప్రశ్నాపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల నుండి 6 నుండి 10వ తరగతి విద్యార్థులు 36 మంది టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం జరిగింది. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు, సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేయడం జరిగింది. వారి వివరాలు ఉన్నత స్థాయిలో ఎస్. ఉదయ్ కార్తికేయ మోడల్ స్కూల్ పెద్దాపూర్, జి. మణిక్రాంత్ జడ్పీహెచ్ఎస్ తేలుకుంట, ఎ. పార్థు, ఎ. సాయి చరణ్ జడ్పీహెచ్ఎస్ వడకపూర్, యు. అశ్రిత జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, విద్యార్థులు ఎంపికైనారు. ప్రాథమికోన్నత స్థాయిలో యు. శివకేశవ మోడల్ స్కూల్ పెద్దాపూర్, జి. శాన్వి శ్రీ జడ్పీహెచ్ఎస్ తేలుకుంట, ఎం. మనస్విని, ఎంపీయుపిఎస్ చర్లపల్లి, కె. తేజ శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జూలపల్లి, ఎ. సహస్ర జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, జిల్లా స్థాయిలో జరిగే గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి కె. సరస్వతి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల గణిత, సైన్స్ ఉపాధ్యాయులు జగన్, లక్ష్మణ్, లక్ష్మీ ప్రవతి, రాజశేఖర్ రెడ్డి, యోగేంద్ర ప్రసాద్, మహేష్ కుమార్, సంజీవ రెడ్డి, బుచ్చిబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొని పరీక్ష నిర్వహించి జిల్లా టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## గణనాథులను దర్శించుకున్న గ్రంథాలయ చైర్మన్



సుల్తానాబాద్, ప్రభాతవార్త:
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పాత వాడలోని మిత్ర యూత్ క్లబ్, స్వప్న కాలనీ, గౌడ వీధి లలో ఏర్పాటు చేసిన గణనాథులను పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత గణనాథులను దర్శించుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి ఆయా రంగాల్లో ఉన్నవారందరూ అభివృద్ధి సాధించి మంచి జరిగి ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తు లకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాల రామారావు, బిరుదు కృష్ణ, కందునూరి పోషాలు, బుర్ర శ్రీనివాస్, పారుపల్లి గుణపతి, అమి రిశెట్టి తిరుపతి, కామని సంజీవ్, కందునూరి ముత్యాలు, అంతటి సాగర్, వలస నీలయ్య, బత్తిని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఎంఈఓ ఎస్ . మహేష్ స్కూల్ కాంప్లెక్స్ శ్రీరాంపూర్ హెచ్ఎం సునీత సమక్షంలో మండల్ లెవెల్ మ్యాథ్స్ అండ్ సైన్స్ క్విజ్ క్లబ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మహేష్ మాట్లాడుతూ ఎలిమెంటరీ మరియు సెకండరీ లెవెల్ లో మొదటి ఐదు స్థానాలు పొందినటు వంటి విద్యార్థులకు మహేష్ మెరిట్ సర్టిఫికెట్లు అందిస్తూ పిల్లల్ని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ అదనపు ఎస్సై వేణుగోపాల్ అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో శనివారం ఏర్పాటు చేసిన సివిల్ రైట్స్ డే లో ఎస్సై పాల్గొని మాట్లాడుతూ నిన్న జాతిల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్టప్రకారం శిక్ష అర్హులవుతారని, అంటరానితనాన్ని రూపుమాపాలని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు తమకున్న హక్కులను వినియోగించుకోవాలని, ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు ఫోన్ ద్వారా గాని లేదా నేరుగా స్టేషన్కు వచ్చి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వినోద్, లంక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి బాధ్యులుగా అంబుల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:
ఎన్టీపీసీలోని రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గణేష్ ఉత్సవ సమితి బాధ్యులుగా అంబుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనను



ఎన్నుకున్న రీజనల్ మేనేజర్ బొల్ల మల్లేశం, మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ సయ్యద్, సీనియర్ సేల్స్ మేనేజర్ గద్దం రాజులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కార్యాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నామని, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ గణేశుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## నీటి కుంటలలో గంబుషియా చేప పిల్లలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని నీటి కుంటలలో గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు రామగుండం ఇన్చార్జి కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం దోమల లార్వా తినే గంబుషియా చేప పిల్లలను నీటి కుంటలలో వదిలారు. మత్స్య శాఖ సహకారంతో మొదటి దఫాలో 5 వేల గంబుషియా చేప పిల్లలను కరీంనగర్ నుండి తెప్పించి డివిజన్లలో గుర్తించిన కుంటలు , నీరు ఎక్కువగా నిలిచి ఉండే ప్రాంతాల్లో ఈ చేపలను వదిలినట్లు కమిషనర్ తెలిపారు. లార్వా అంతరించిపోతే దోమలు సంతతి పెరగడానికి అవకాశం ఉండదని అన్నారు. దోమల నిర్మూలనకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం కింద శనివారం గౌతమి నగర్ ప్రాంతంలో చిన్న చిన్న నీటి కుంటలను గుర్తించి నీరు నిలువ ఉండకుండా జెసిబి యంత్రంతో చదును చేయించినట్లు తెలిపారు. ప్రజలు కూడా దోమ కాటుకు గురి కాకుండా కిటికీలకు జాలీలు అమర్చుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని కోరారు.

## రహదారిపై జెసిబితో మరమ్మతులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణంలో ముఖ్య కూడలిలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న పలు ప్రైవేటు బోర్డులను, ఎత్తుగడ్డలను ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ సొంత డబ్బులతో జెసిబి సహాయంతో తొలగించారు. దీంతో రాజీవ్ రహదారిపై వెళ్లే వాహనాలకు, బాటసారు లకు ఇబ్బందులు తొలగి పోయాయి. అక్కడ ఉన్న స్థానికులు పలువురు ట్రాఫిక్ కానిస్టేబుల్ అనిల్ ను అభినందించారు.

## ఉద్యోగ విరమణ అనివార్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
ప్రతీ ఉద్యోగికి ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ అనివార్యమని సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జీఎం ఎం.రాముడు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలోని రక్షణ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన జమీలోద్దీన్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జీఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జీఎం ఎం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన జమీలోద్దీన్‌కు శాలువా కప్పి, జ్ఞాపి అందజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, ప్రోగ్రామర్ అశ్వినీ, జీఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ మహేందర్, జీఎం ఆఫీస్ ఉద్యోగులున్నారు.



## ఆపదలో భరోసా సీఎంఆర్ఎఫ్..

**లబ్ధిదారులకు రూ. 22,56,500/ ఆర్థిక సహాయం**



**గంగాధర,ప్రభాత వార్త:** అనారోగ్యంతో బాధపడుతున్నా, ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) నిజమైన భరోసా అవుతున్నదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ క్రింద రూ.22,56,500/ ఆర్థిక సహాయం మంజూరైందని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం గంగాధర మండలం మధురానగర్‌లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, బుర్గు గంగన్న, సాగి అజయ్ రావు, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రెండ్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరికంటి కరుణాకర్, ముచ్చ శంకరయ్య, దొమకొండ మహేష్, మల్లయ్య, శంకర్, మ్యాక వినోద్, ఎమిరెడ్డి నాగేంద్రర్, శ్రీనివాస్, మంత్రి మహేందర్, పవుల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లోన్ల పేరిట ఘరానా మోసం

*గంగాధర,ప్రభాత వార్త:*




గంగాధర మండలం పత్తికొంటపల్లి గ్రామానికి చెందిన గంగాధర అంజయ్య వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు అతడు ఇల్లు నిర్మించుకోవడం కోసమని రుద్రాక్ష మల్లయ్య కడపల రాజమల్లయను డబ్బుల అవసరమని అడగగా వారు దోమల రమేష్ అను నతడు మధుర నగర్ ఎక్స్ రోడ్లు అంజనిపుత్ర లోన్స్ అండ్ ఇన్సూరెన్స్ కన్సల్టెన్సీ పేరుతో ఆఫీస్ పెట్టి లోన్ ఇప్పిస్తున్నాడని చెప్పగానే అతడిని సంప్రదించగా దోమల రమేష్ వారికి 15 లక్షల రూపాయల లోన్ ఇప్పిస్తానని చెప్పి అంజయ్య వద్ద నుండి 60 వేల రూపాయల ప్రాసెసింగ్ ఫీజు తీసుకున్నాడని అతడు లోన్ ఇప్పించకుండా మోసం చేసినాడు అని మరి కొంతమంది కూడా లోన్ కోసమని దాదాపు రెండు లక్షల రూపాయలు ఇచ్చినారని ఈ విషయంపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ ఐ వంశీ కృష్ణ తెలిపారు

## పౌర హక్కులకు భంగం కలిగితే చట్టపరమైన చర్యలు

**తహసీల్దార్ పి నవీన్ కుమార్**

**చొప్పదండి ప్రభాతవార్త,** పౌర హక్కులకు ఎవరైనా బంధం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ పి నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు సమాజంలో కుల వివక్షత అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలించాలని అందుకు అందరూ బాధ్యతయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు అన్ని కులాలు, మతాలవారు సోదర భావంతో మెదగాలని అన్నారు కులముతో దూషణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు దళితులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు విద్యారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు నయాబు తహసీల్దార్ వెంగళశ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రహీం పలు అంబేద్కర్ సంఘం నాయకులు దళిత సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు



## గంగాధర మండల స్థాయి ఎస్ జి ఫ్ ఎంపిక పోటీలు

*గంగాధర,ప్రభాత వార్త:*

గంగాధర మండల స్థాయి పాఠశాల క్రీడోత్సవాలు సెప్టెంబర్ 2, 3 తేదీలలో గంగాధర లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బాబు శ్రీనివాసు తెలిపారు.2వ తేదీ బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 3వ తేదీ బాలురకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్ ఎంపిక పోటీలు 14 మరియు 17 సంవత్సరపు లోపు క్రీడాకారులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## ఘనంగా ఉద్యోగం విరమణ అభినందన సమావేశం

*చొప్పదండి ప్రభాతవార్త,*



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇనుగుర్తి సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సమావేశం ఘనంగా నిర్వహించారు . ఈ సమావేశానికి ఎంఈఓ పి. మోహన్ మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయసాంబయ్య డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు ఎంఈఓ మాట్లాడుతూ సత్య నారాయణ సేవలు అభినందనీయం అని వారు క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, సహనం వల్లనే ఇంతటి ఘనతను సాధించి అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొని యాడారు. సాంబయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని వృత్తిపట్ల అంకితభావంతో కృషిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతారని అన్నారు. పద్మాకర్ రెడ్డి ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వీరి మార్గ నిర్దేశనం నేటి తరానికి ఎంతైనా అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సత్యనారాయణ ఎనలేని సేవలు అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రోజు కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి గురుభక్తిని చాటుతూ ప్రదర్శించిన పాటలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మదన ఉపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఆర్నకొండ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస దీక్షితులు వెదురుగట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర అశోక్ రెడ్డి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి కుమార్ నియామకం

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన ఉద్యమ కవి గాయకులు (మావూరాల ఎల్లమ్మ ఫేమ్) గసికంటి కుమార్ ను టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ నియమాక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షులు చక్రాల రఘు అందజేశారు ఈ నియామక పత్రాన్ని టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గసికంటి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న కు ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుమ్మడి జలపతి, కోశాధికారి తాటిపెల్లి జంపన్న, ఉపాధ్యక్షులు గాజుల రాజ్ కుమార్ ,సంయుక్త కార్యదర్శి మెలుగూరిమధు, ప్రచార కార్యదర్శి దరిపెల్లి మురళి, జమ్మికుంట మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పొట్లాల శివ మరియు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

*చొప్పదండి ప్రభాతవార్త,*



రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన బీహార్ లో జరిగిన ఒక సభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివ శంకర్, పట్టణ నాయకులు జిట్టా కుమార్,తడూరి రామకృష్ణ,అనుమాండ్ల కోటేష్,వడ్లూరి సుధాకర్ ,గంగారాం,రాజేందర్,కళ్యాణ్,ఆదిత్య,రాకేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో సహస్త్ర దీపాలంకరణ


*చొప్పదండి ప్రభాతవార్త,*



మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్య క్రమాలను నిర్వహించి సహస్ర దీపా లంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో వేద పండితులు శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల శిష్య బృందం పూజా కార్యక్రమాలను నిర్వ హించారు ఈ కార్యక్రమంలో కనకట్ల శ్రీనివాస్ ప్రసన్న శిరీష అస్మిత తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ గంగాధర మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రొండ్ల అనిల్ రెడ్డి

*గంగాధర, ప్రభాత వార్త:*



యువజన కాంగ్రెస్ గంగాధర మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రొండ్ల అనిల్ రెడ్డిని జాతీయ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మను జైన్ శనివారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞుడిని. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, యువజన కాంగ్రెస్ బల పరచడానికి కృషి చేస్తాను" అన్నారు.తన నియామకానికి సహకరించిన యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఆర్టీఏ మెంబర్) పడాల రాహుల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు వోద్నాల యజ్ఞేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలబిజెపి పార్టీ అధ్యక్షుడు కర్ణావత్తుల వేణుఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దిష్టి బొమ్మను దగ్దం చేయడానికియత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూబీహార్ లో జరిగిన కాంగ్రెస్ సభలో రాహుల్‌గాంధీ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపైచేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగాకండిస్తున్నామని అన్నారు.ఒక బాధ్యగలా ప్రతిపక్షా నాయకుడిగా ఉండి రాహుల్‌గాంధీ మోడీ తల్లిపై దుర్భసలాడడం సిగ్గుచేటని అన్నారు. ప్రధాని మోడీ ని ధైర్యంఎదుర్కోలేక కుటుంబ సభ్యులపై తల్లిపై విమర్శలు చేస్తున్నా దమ్ములేని నాయకుడురాహుల్ గాంధీ.కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నీచ రాజకీయాలకుపలుపడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ తల్లిపేదరికంలో ఉండి కూడా విలువలు నేర్పరనిఅందుకే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి స్థాయికిఎదిగరని అన్నారు. బీహార్ లో ఒడిపోతామనే భయంతో మతి భ్రమించి రాహుల్ గాంధీ మోడీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు ప్రధాని మోదికిబహిరంగ క్షమాపణ



చెప్పాలని డిమాండ్‌చేశారు.కార్యక్రమానికి రుద్రంగి మండల మాజీ అధ్యక్షులు అల్లూరు అశోక్ రెడ్డి , ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శులు మల్యాల శ్రీనివాస్, దర్శనపు లింగయ్య, కార్యదర్శి లౌడియా శ్రీనివాస్, అక్కినపల్లి నర్సింగరావు, మాజీ మండల ఉపాధ్యక్షులు గడ్డం గణేష్ , రాచకొండ గంగ నరసయ్య, పందుగు గంగాధర్ , బాసని దయానందం , మరి పెల్లి దశరథం , నెవూరి కిషన్, మహేందర్ , బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేయండి

### డిటిఎఫ్ మాజీ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

2004 సెప్టెంబర్ ఒకటి నుండి అమలులోకి వచ్చిన కొత్త పెన్షన్ విధానం ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, కొత్త పెన్షన్ విధానం రద్దు కొరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు సెప్టెంబర్ 1న నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు డిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రఘు శంకర రెడ్డి తెలిపారు వేములవాడ కొనయపల్లి పాఠశాలలో కార్యక్రమా పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిఎస్ ఉద్యోగ ,ఉపాధ్యాయ మిత్రులందరూ తరలివచ్చి కొత్త పెన్షన్ విధానం పై వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మాట్లాడుతూ సిపిఎస్



రద్దు కొరకు టీజాక్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి నిరసన కార్యక్రమాలు ఉన్నాయని సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు సిపిఎస్ ఉద్యోగులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, వంగ తిరుపతి, చకినాల రామ్మోహన్, చక్రపాణి, పర్వ రాములు , దేశెట్టి మల్లేశం, ఎలగందుల శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్,ఐలయ్య పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## రాజన్న ఆలయ ఈఓగా రమాదేవి బాధ్యతల స్వీకరణ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)గా ఎల్.రమాదేవి శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈఓ రమాదేవి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో వారిని స్వాగతించారు. కల్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి జి.శ్రావణ్ కుమార్ స్వామివారి ప్రసాదం, చిత్ర పటానికి ఈఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, వెల్లి సంతోష్, వి.వెంకటప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఎం.రాజేందర్, ఓ.భాస్కర్, బొడుసు మహేష్, ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట శాపంగా కొత్త పెన్షన్ విధానం

వేములవాడ, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 2024 నుంచి అమలులోకి వచ్చిన కొత్త పెన్షన్ విధానం ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘు శంకర్ రెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం తెలిపారు. కొత్త పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న డిటిఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు, దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి నిరసన కార్యక్రమాలుంటాయని తెలిపారు. సిపిఎస్ రద్దు అయ్యేంద వరకు ప్రభుత్వంపై పోరాటంలో భాగస్వామ్యం కావాలన్నారు. సెప్టెంబర్ 1న నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్, మంగళగిరి చక్రపాణి, నిజానపు పర్వ రాములు, దేశెట్టి మల్లేశం, ఎలగందుల శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్, ఐలయ్య తదితరులున్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### -ఆర్ఐ శ్యామ్

రుద్రంగి ప్రభాత వార్త:



పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శ్యామ్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొనిరుద్రంగి మండలం వీరునితండా గ్రామ పంచాయితీలో ఆర్ఐ శ్యామ్ ఆధ్వర్యంలో శనివారం అధికారులు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని, భారతరాజ్యాంగం ప్రజలందరికిసమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషిచేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైనా కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐగంగారాజు, నాయకులు గుగులోత్ మోహన్, కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ఇద్దరికీ చోటు

చందుర్తి ఆగస్టు 30 ప్రభాత వార్త:





యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చందుర్తి మండలం నుండి ఇద్దరికి చోటు లభించింది. చందుర్తి మం డల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా గుంటుక అనిల్ (ఆశిరెడ్డి పల్లి) కోఆర్డినేటర్‌గా రాధారపు రాజు (సనుగుల)ను నియమిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా నియమించబడ్డ సోషల్ ప్రతినిధులు మాట్లాడుతూ చందుర్తి మండలం లో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియాను బలోపేతం చేయడమే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు.

## గంగమ్మ తల్లికి పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, యాదగిరి ప్రసాద్ రావు, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నరాల శేఖర్, కొండ కనకయ్య, కందుల క్రాంతి, ముద్రకోల వెంకన్న, మ్యాకల శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, కృపాల్, గణేష్, సందీప్, హరీష్ గౌడ్, గుడిసె దేవరాజు, మధు, ఫర్వేజ్, రఫీక్, బాబు, బొల్లం దేవరాజు, సయ్యద్, వెంకట్ సాయి తదితరులున్నారు.

## పంచాయతీరాజ్ ఏఈకి ఘనంగా వీడ్కోలు

చందుర్తి ఆగస్టు 30 ప్రభాతవార్త:



చందుర్తి పంచాయతీ రాజ్ ఏఈగా పని చేస్తూ పదవి విరమణ పొందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు, శనివారం చం దుర్తి మండల కేంద్రంలో ఏఈ వెంకటేశ్వర్లకు మండల పరిషత్ సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఏఈ వెంకటేశ్వర్లను శాలువలతో సన్మానిం చారు. చందుర్తి మండలంలో ఇంజనీరింగ్ విభాగంలో వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎంపీడీవో రాధ, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్, గట్ల మీనయ్య, మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, కాంగ్రెస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య తో పాటు అధికారులు, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

చందుర్తి ఆగస్టు 30 ప్రభాతవార్త:

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం చందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిరసన తెలిపారు, రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు అల్లాడి రమేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు, బీహార్ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వాక్యాలు చేయడం శోచనీయమన్నారు, 28 రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ మతిస్థిమితం లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. చందుర్తిలో దిష్టిబొమ్మను దగ్ధం చేసే యత్నంలో పోలీసులు అడ్డుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్‌రెడ్డి, మల్లేశం చారి తదితరు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతులకు సరిపడ యూరియా అందించాలి**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని ప్రభాతవార్త:

ఒక్క బస్తా యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతుంటే రైతుల గోస పట్టించుకోకుండా మంత్రి వెళ్లిపోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నాడు. కేంద్రం నిర్వాహకుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాడు. సదరు వ్యాపారి బాబురావు గోదాంలో 110బస్తాలు ఉన్నాయని, ఇప్పటికే 40మంది టోకెన్లు తీసుకున్నారని వివరించారు. ఈ క్రమంలో మిగిలిన వాటి గురించి అడుగగా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారి, వ్యవసాయ అధికారులు, పోలీసుల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ చౌరస్తాలో రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి మంథనికి వస్తున్నాడంటే యూరియా బస్తాలు వస్తాయని అనుకున్నామని, కానీ ఆయన పోలీస్ పహారాలో వచ్చి రైతులను కలువకుండా వారి గోస వినకుండా మీటింగ్‌లు పెట్టుకుని వెళ్లిపోయాడని అన్నారు. రైతులకు అండగా ఉన్న ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులకు అండగా నిలిచామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి తాము సామరస్యంగా రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు తో మాట్లాడితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని, 110బస్తాలను 40మంది రైతులకు రెండు చొప్పున ఇస్తామని చెప్తుండగా వ్యవసాయ అధికారి మాత్రం రైతులకు 70బస్తాలు ఇస్తామని చెప్తున్నారని తెలిపారు. అయితే మిగిలిన 40బస్తాల మాటేమిటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. మిగిలిన బస్తాలను



రాత్రికి రాత్రి కాంగ్రెస్ నాయకులకు ఇస్తే వాళ్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. 40బస్తాలపై సమాధానం చెప్పని వ్యవసాయ అధికారిపై చీటింగ్ కేసు పెట్టాలని, సదరు వ్యాపారిపై కేసు పెట్టి విచారణ చేసి అసలు దోషులను బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు సైతం అత్యుత్సాహం చూపుతున్నారని, పోలీసులు రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయాలనీ హితవు పలికారు. ఇప్పటికైనా వచ్చిందనే విషయాన్ని రైతుల ఉసురు తాకిన ఏ ప్రభుత్వాలు బాగుపడలేదన్నారు రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు, వ్యవసాయ అధికారుల వైఖరిని నిరసిస్తూ పెద్దపల్లి కాటారం ప్రధాన రహదారి పాత పెట్రోల్ బంకు చౌరస్తా లో ప్రభుత్వం సరిపడ యూరియా సరఫరా చేయాలనే డిమాండ్‌తో రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఎరువుల దుకాణాల్లో దళారులకు లింకు పెట్టి అక్రమంగా యూరియా విక్రయిస్తున్నారని రైతులు ఆరోపించారు. చివరకు రైతులకు యూరియా బస్తాలు ఇస్తామంటూ చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, పుప్పాల తిరుపతి, శంకర్ గౌడ్, కన్నవేన శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు




## జూలపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అంటరానితనం, కులవివక్షత, దేవాలయంలోకి రానివ్వకపోవడం లాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల నవాబ్ తాసిల్దార్ అనిల్ కుమార్, ఆర్ ఐ భవాని ప్రసాద్, ఏఎస్ఐ చంద్రమోళి, సోషల్ వెల్ఫేర్ అధికారి సంతోష్, జూలపల్లి గ్రామ కార్యదర్శి కాజా ముజీబుద్దీన్, సంఘ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, కుల పెద్ద మనుషులు నెరవేట్ల సాగర్, మానుమండ్ల సంపత్, మొదుంపల్లి భూమయ్య, నెరవట్ల రామస్వామి, గంగయ్య మాను మండ్ల భూమయ్య, మల్లేశం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**-ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు. పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 8700 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు పెండిరగ్‌లో పెట్టిందని అన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటున్నాయని తెలిపారు. దీంతో వారు ఉన్నత చదువులకు వెళ్లలేని దుస్థితి నెలకొందన్నారు. పెండిరగ్ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలన్నారు. విద్యారంగ సమస్యలన్నింటినవ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. లేనిపక్షంలో ధర్నాలు, ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ ముట్టడిరచడానికైనా వెనకడుగు వేయబోమని రాష్ట్ర ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అజయ్, స్టేట్ కోకన్వీనర్ మారం సందీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పతకం సాధించిన చికితను అభినందించిన మాజీ గవర్నర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీలో స్వర్ణ పతాకం సాధించిన పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికితను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఫోన్‌లో మాట్లాడి అభినందించారు. తానిపర్తి చికితా కెనడా వేదికగా జరిగిన విన్నిపెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీలో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో 20 ఏళ్ళ చిరుప్రాయంలో అగ్రశ్రేణి క్రీడాకారిణులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా చికిత నిలిచి స్వర్ణ పతాకం సాధించింది. భారత దేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించడం మనందరికీ గర్వకారణమని బండారు దత్తాత్రేయ ప్రశంసించారు. ఈ విజయంతో స్ఫూర్తి పొందిన యువ క్రీడాకారులు మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలిచారని తానిపర్తి చికితా విజయం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని ఆమె ప్రతిభను బండారు దత్తాత్రేయ కొనియాడారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఓటూజిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాయలంలో ఎస్ఓటూజిఎంగా విధులు నిర్వహించిన ఆంజనేయప్రసాద్ శనివారం పదవీ విరమణ పొందారు. జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్జీ రీజియన్ జిఎం క్వాలిటీ ౘబెద్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను కొనియాడారు. వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, సిఎంఓఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి ప్రతినిధి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు సాయి ప్రసాద్, చిలుక శ్రీనివాస్, రాందాస్, భీమా, ధనలక్ష్మి ్మ బాయి, మోహన్ రావు, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రావణ్ కుమార్, కర్ణ తదితరులున్నారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (సిడబ్ల్యూఎస్ఎన్) కోసం సెప్టెంబర్ 2, 3 తేదీలలో అమర్ చంద్ కళ్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని అవసరమైన పిల్లలు తమ తల్లిదండ్రులు నాయకులతో హాజరుకావాలని తెలిపారు. ప్రత్యేక శిబిరానికి వికలాంగత స్పష్టంగా కనిపించే రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రం లేని వారు ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన సర్టిఫికెట్ ను సంబంధిత హెడ్మాస్టర్ ధ్రువీకరించి తీసుకొని రావచ్చు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు. సెప్టెంబర్ 2న ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, పెద్దపల్లి, సెప్టెంబర్ 3న రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, రామగిరి, కమాన్ పూర్, మంథని, ముత్తారం మండలాల విద్యార్థులు హాజరు కావాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సంతాప సభలో పాల్గొన్న సిపిఐ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ హైదరాబాద్ రవీంద్రభారతిలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సభలో సిపిఐ రామగుండం నగర సమితి పక్షాల నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు మడికొండ ఓదేమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఉన్నారు

## నది పరివాహకాల్లో వరద నీరు వచ్చే అవకాశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని మల్కాపూర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీలలో రాత్రి సమయంలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని రామగుండం తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు నుంచి వరద నీళ్లను వదిలినందు వల్ల, వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్స్ ఎత్తి నీళ్లు కిందకు 6.0 లక్షల క్యూసెక్కుల కంటే అధికంగా వదిలే అవకాశం ఉన్నందున, పార్వతీ (సుందిల్ల) బ్యారేజ్ అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన ఆయా ప్రాంతాల్లో వరద నీరు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపటలు పట్టే వారు, పశువులు గానీ, గొర్రెలు గానీ, పల్లె కాపరులు, గొర్రెల కాపరులు, రైతులు నది పరివాహక ప్రాంతానికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ హెచ్చరికలు గోదావరి నదికి వరదలు ఉన్నన్ని రోజులు అక్టోబర్ చివరి వరకు వర్తిస్తాయని తెలిపారు.

# చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి

**-ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జ్ జానకి**

ధర్మపురి, ప్రభాతవార్త:

చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జ్ జానకి అన్నారు. ధర్మపురి పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ చట్టాలు, మహిళా చట్టాలు, పోక్సో చట్టాలు గురించి వివరిస్తూ వాటి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై



ఉదయ్ కుమార్, ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, న్యాయవాదులు రమేష్, రాజేష్, కార్తీక్, చంద్రశేఖర్, కీర్తి, శరత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల్లో పూత తొలగించవద్దు

**జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ అధికారి రాంప్రసాద్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

నెలల వయసున్న ఆయిల్ ఫామ్ తోటల్లో పూత తొలగించకుండా ఉంచుకోవాలని జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ ఆధికారి జీ రాంప్రసాద్ అన్నారు. మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను ఉద్యాన అధికారి స్వాతి, లోహియా కంపెనీ మేనేజర్ విజయ భరత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ 30 నెలల వయసున్న ఆయిల్ ఫామ్ తోటల్లో పూత తీసివేయకుండా ఉంచుకోవాలని ఆ తోటలో పరాగ సంపర్కం కోసంపురుగులను విడుదల చేస్తామ న్నారు. చెట్లపాదులలో ఎలాంటి గడ్డి మందులు పిచికారి చేయవద్దని మట్టలు కోయవద్దని రైతులకు సూచించారు అలా చేయడం వల్ల మగపూత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. మూడు నెలలకు ఒకసారి సిఫారసు చేసిన ఎరువులు, ఆరు నెలలకు ఒకసారి మొక్క మొదల నుండి మూడు ఫీట్ల దూరంలో వేయాలని సూచించారు. నూతనంగా ఆయిల్ ఫామ్ వేసే



రైతులకు 90 శాతం సబ్సిడీపై 20 రూపాయలకే మొక్కలు అందజేయడం జరుగుతుందని ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు నిర్మాణం ఖర్చులు అందజేస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు ఆసక్తి గల రైతులు సంబంధిత పత్రాలతో సంబంధిత వ్యవసాయ అధికారులకు లేదా ఉద్యాన కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారులు అనిల్, రాజేష్, కంపెనీ క్షేత్ర సిబ్బంది సంజీవ్, రైతులు ఎల్లాల రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

**-టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇప్పటివరకు పెండింగులో ఉన్న బిల్లులను చెల్లించడంతోపాటు పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లో గల పాఠశాలలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి నివేదికను తప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ తో పి ఆర్ సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 5 డిఏలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, టిఆర్టి నాయకులు గజ భీం కర్ గోవర్ధన్, దాసరి భీమన్న, బండారి సతీష్,మెరుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం తహశీల్ధార్‌కు అక్రమ ఓట్ల తొలగింపుపై పిర్యాదు

ప్రభాతవార్త బుగ్గారం:

30జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి.మహేష్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ రాష్ట్ర కన్వీనర్ మంచే.రాజేష్ అఖిల పక్షం ఆధ్వర్యంలో బుగ్గారం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల.సుభాష్ వారి సతీమణి వేముల.ప్రశాంతి లకు అక్రమగా ఓట్లు నమోధు కావడం జరిగింది. అధేవిధంగా వీరికే అనేక ఛోట్ల అనగా వారి స్వంత గ్రామం వెల్గటూర్ మండలంలోని బీరుసాని గ్రామంలో ఉన్న ఒట్లను ప్రస్తుత నివాసం జగిత్యాల 9 వ వార్డ్ యందు ఉన్నా ఓట్లను తొలగించుటకు తహశీల్ధాంకు అఖిల పక్షం బిఆర్ఎస్ మండల శాఖ మరియూ బిజెపి మండల శాఖ అధ్వర్యంలో పిర్యదు చేయడం జరిగింది.వీరి వెంట బీఆర్ఎస్ మాజి మండల పార్టీ అధ్య క్షులు సిరినేని మల్లేశం,కప్పల. మల్లేష్,భారతపు.గంగాధర్,పల్లికొండ.అనిల్ తధితరులు పాల్గొన్నారు.

# సందడిగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండల పరిధిలో గుల్లకోట చర్లపల్లి తో సహా మండల వ్యాప్తంగా యువత, కుల సంఘాలు, భజన మండలి ,ఆధ్వర్యంలో భక్తుల కోలాహలం మధ్య మండల వ్యాప్తంగా, వాడ వాడల మహా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గుల్లకోట , చర్లపల్లి లో ఉదయం కాలం, రాత్రి స్వామి వారికి ప్రముఖ అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు, అలాగే పలువురు పూజారులు వినాయక స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.దాతలు, భక్తుల ప్రోత్సాహంతో,హనుమాన్ ఆలయాలతో పాటు, పలు ప్రదేశాల్లో , వివిధ కళాకృతులతో, రంగురంగుల అలంకరణతో మండపాలు భక్తులను కనువిందు చేస్తున్నాయి ,గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు, పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా భక్తులు ఉత్సాహంతో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని విఘ్నాలు తొలగించే వినాయకున్నీ ,విఘ్నాలు తొలగించమని భక్తులు స్వామివారిని వేడుకుంటున్నారు,కాగా కోరిన కోరికలు తీర్చే విఘ్నాలు తొలగించే ఆ లంబోదరుని మండపాల వద్ద అక్కడక్కడ దాతలు అలాగే భక్తుల సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించ నున్నారని సమాచారం కాగా , భక్తులు కూడా తండోప తండాలుగా తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

గొల్లపల్లి , ప్రభాతవార్త :



వెంగలపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పదవీ విరమణ పొందిన గుండె సరళ ను ఎంఈఓ చెరుకు రాజన్న ,వెంగళా పూర్ మాజీ సర్పంచ్‌లు బలభక్తుల అనిత, కిషన్‌లు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఎంఈఓ రాజన్న మా ట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవ లేనిదన్నారు.క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివా ర్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపస ర్పంచ్ ఎడమల మల్లారెడ్డి,ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



# భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలోని గణేష్ మండపాలలో కుంకుమ పూజలు,అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ని పద్మశాలి సంఘ భవనంలో మట్టి గణపతిని ప్రతిష్టించగా శనివారం రోజున మహిళల చే కుంకుమ పూజ నిర్వహించారు భక్తులకు చౌటపల్లి తిరుపతి, రమ్య ల చే అన్నప్రసాదం అందజేశారు. వైశ్య భవనంలో కుంకుమ పూజ నిర్వహించారు. సాయంకాలం భజన కార్యక్రమం నిర్వహించారు తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. గంగపుత్ర సంఘం గణేశుని వద్ద ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. శ్రీరాముల పల్లె పద్మశాలి సంఘ భవనంలో చేనేత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం రాత్రి 108 రకాల ఫలహారాలతో సంఘ సభ్యులు స్వామివారికి నైవేద్యం (భోగం) సమర్పించారు. స్వామివారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా సంఘాల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఓటరు జాబితా, పోలింద్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమావేశం,నిర్వహించి,ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను వెల్గటూర్ ఎంపీడీవో కృపాకర్ కోరారు. శనివారం ఎండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో వెల్గటూర్ ఎంపీడీవో కృపాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ,అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం లో ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారికి ఆత్మీయ వీడ్కోలు..ఘన సన్మానం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండల విద్యాధికారిగా సేవలందించి పదవీ విరమణ పొందుతున్న జి రామచంద్రంకు ఉపాధ్యాయుల బృందం ఆత్మీయులు, మండల కేంద్రం లోని జెపిఆర్ కళ్యాణ మండపంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి కే రాము విచ్చేసి ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా మండల విద్యాధికారిగా వారు చేసిన కృషిని, సేవల్ని కొనియాడారు,ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు తహసీల్దార్ ,ఏ ,అనిల్ కుమార్ ఎంఈఓ జి రామచంద్రం, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి శ్రేణులు..

## హుజురాబాద్, జమ్మికుంటలలో దిష్టిబొమ్మల దగ్ధం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడి ఆయన మాతృమూర్తిపై శుక్రవారం బీహార్‌లో జరిగిన ఒక సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఒక్కసారిగా భారతీయ జనతా పార్టీ నాయకులు భగ్గుమన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, హుజురాబాద్ బిజెపి నాయకులు తూర్పాటి రాజుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబోమ్మలను హుజురాబాద్ అంబేద్కర్ చౌక్, జమ్మికుంట గాంధీ చౌక్‌లో దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు, తూర్పాటి రాజులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి, బీహార్‌లో దొంగ ఓట్లు అంటూ ఒక దొంగ యాత్ర చేస్తున్నారని రాజు తీవ్రంగా దుయ్యబట్టారు. ఆ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సదస్సులో మాట్లాడుతూ మోది తల్లి స్వర్గీయ హీరాబేన్‌పై మాట్లాడడం మహిళలోకాన్ని కించపర్చినట్లేనని ఆ వ్యాఖ్యలు దేశంలోని మాతృమూర్తులందరిని బాధించాయని వెంటనే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తాను చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకుని, దేశంలోని మహిళ జాతికి క్షమాపణలు చెప్పాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. భారతదేశంలో 11సంవత్సరాల మోడి సుపరిపాలనకు దేశ ప్రజల నుండి ప్రపంచ దేశాల నుండి వస్తున్న ఆదారణను చూసి, కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆ పార్టీ అధిష్టానం జీర్ణించుకోలేకపోతున్నారని రాజు ఆవేదన వ్యక్తం చేసారు. మోడి ప్రభుత్వంపై ఏ ఒక్క చిన్న తప్పునైన 11 సంవత్సరాల పాలనలో వేలేత్తి చూపలేని ఆయోమయ పరిస్థితుల్లో జన్మనిచ్చిన తల్లులపై బహిరంగ సభల్లో మాట్లాడడం వారి స్థాయికి తగ్గ పనికాదని రాజు అన్నారు. రాజకీయంలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజేష్ ఠాకూర్, కైలసకోటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, గిరవేన విజేందర్, పత్తి జనార్దన్‌రెడ్డి, గంగిశెట్టి రాజు, సుమన్, వాసు, శ్రీనివాస్, ఆజర్, రాజశేఖర్, సారయ్య, బూరుగుపల్లి రాము, ఆకుల పోచయ్య, ఆఖిల్, అశోక్, సమ్మయ్య, రవీందర్, రాకేష్, వెంకటేష్, శంకర్‌లతో పాటు పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## –రూ 2.55 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఓదెల ,ప్రభాతవార్త:





ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం తో పాటు కొలనూరు గ్రామాల్లో శనివారం 2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు, స్కూల్ ప్రహరీ గోడలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా హరిపురం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికిన గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి, ఇతర అధికారులతో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి సుంక భాస్కర్ ఎమ్మెల్యేకు శాలువాగప్పి ఘనంగా సన్మానించినారు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు. కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మోలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి తిరుపతి, ఎం ఈ ఓ. వై రమేష్ తో పాటు ఇతర అధికారులు, ఏ ఎం సి చైర్మన్ ఇర్ల స్వరూప ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు అంకం రమేష్, పడాల రాజు, పుప్పాల శంకర్, సామ ఢిల్లీ శంకర్, కాంగ్రెస్ నాయకులు చింతిరెడ్డి విజేందర్రెడ్డి, జైపాల్ రెడ్డి,గుండేటి మధు యాదవ్, రవి, బైరి రవి, బొంగోని శ్రీనివాస్ గౌడ్ సిరిసేట్టి రాహుల్ గౌడ్, చొప్పరి రాజయ్య కసిరెడ్డి మహేందర్ రెడ్డి కత్తర్ల లక్ష్మణ్ ఆలయ కమిటీ డైరక్టర్లు కట్కూరి సమిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, జంగా కొమురయ్య, శ్రావణ్, గంట రమేష్,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న వాషింగ్, స్విపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు టియుసిఐ ఆధ్వర్యంలో వాషింగ్, స్విపింగ్ కాంట్రాక్ట్ కార్మికులు డిపో ముందు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మీ ౖ, సంధ్యా, కాంతమ్మ, రాజేశ్వరి, ప్రేమలత, పద్మ, జే.రమేష్, ఈ.రమేష్, మధుకర్, శివకుమార్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా అన్నప్రసాద వితరణ

## చిన్నపిల్లలకు స్వయంగా అన్నం వడ్డించిన సీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్‌లతో కలిసి సీపీ స్వయంగా గోదావరిఖని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ ఆశ్రమం పిల్లలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, కైజెపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, ఎఓ శ్రీనివాస్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది, సిపిఓ తదితరులున్నారు.

# నవాబుపేటకు పంచాయతీ కార్యదర్శిని నియమించండి

**–ఎంపీడీఓ మాట ఖాతరు చెయ్యని వైనం ?**

**–ఇంచార్జిని నియమించలేక పోతున్న అధికారులు ?**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని నవాబుపేట గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సంపత్ గత వారం రోజుల కిందట డ్యూటీ నిమిత్తం నవాబుపేటకు వస్తున్న క్రమంలో బైక్ స్కిడ్ అయి ప్రమాదవశాత్తు కింద పడటం తో కాలు విరిగింది. ప్రస్తుతం హన్మకొండ లోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అప్పటి నుండి నేటి వరకు మరొక పంచాయతీ కార్యదర్శి ని తమ గ్రామానికి నియమించడం లేదని గ్రామస్తులు ప్రభాత వార్తతో శనివారం రోజున ఆరోపించారు. వీరు మాట్లాడుతూ వారం రోజులుగా తమ గ్రామానికి కార్యదర్శి లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తున్నారు. అయితే నవాబుపేట గ్రామానికి కార్యదర్శి గా ఇంచార్జి బాధ్యతలు అప్పగించే ప్రయత్నం ఎంపీడీఓ చేసినప్పటికి పలువురు కార్యదర్శులు విముఖత వ్యక్తం చేసినట్లు, ఎంపీడీఓ మాట పెడ చెవిన పెడుతున్నట్లు తెలిసింది. దీంతో ఎంపీడీఓ మిగిలిన కార్యదర్శులను పంపించే పనిలో ఉన్నట్లు తెలిసింది. వారం రోజుల పాటు పంచాయతీ కార్యదర్శి విధుల్లో లేకపోవడం వలన గ్రామం లో ఎన్ని సమస్యలు పెండింగ్ పడతాయో సంబంధిత అధికారులకు తెలియకపోవడం బాధాకరం. ఇలానే మరో కొద్ది రోజులు కార్యదర్శి ని నియమించకుండా కాలయాపన చేస్తే కలెక్టర్ కు సంబంధిత అధికారుల మీద ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన జె . రాజయ్య, సి ఎస్ బి లో ఎస్సైగా పనిచే స్తున్న ఎంఏ మజీద్ , గంగాధర పిఎస్ లో ఎస్సైగా పనిచేస్తున్న పి బాపు లు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం సిపి స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.